జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక






బుధ వారం | 16.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృధ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-26 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


## హిజాబుపై కర్ణాటక
# హైకోర్టు సంచలన తీర్పు

- హిజాబు ధరించడం మతపరమైన ఆచారం కాదు
- పాఠశాలల్లో యూనిఫామ్ ధరించాలన్న ఆదేశాలు పాటించాల్సిందే
- యూనిఫామ్‌ను ధరించడం ప్రాథమిక హక్కులకు భంగం కాదు
- స్కూల్ నిబంధనల మేరకు నడుచుకుకోవాల్సిందే
- త్రిసభ్య ధర్మాసనం తీర్పు.. పటిషన్లన్నీ కొట్టివేత






హైకోర్టు తీర్పును స్వాగతించిన సిఎం బొమ్మై

హైకోర్టు తీర్పును అందరూ పాటించాల్సిదే అని వ్యాఖ్య

5వ

**బెంగుళూరు, మార్చి 15 (అక్షర వెలుగు):** హిజాబ్ వివాదంపై కర్నాటక హై కోర్టు ఇవాళ సంచలన తీ ర్పును వెలువరించింది. స్కూళ్లలో హిజాబ్ ధరించడం తప్పనిసరి కాదని కోర్టు తెలిపింది. హిజాబ్ ధారణ ఇస్లాం మతంలో తప్పనిసరి ఆచారమేమీ కాదని హైకోర్టు చెప్పింది. స్కూల్ నిబంధనల మేరకు నడు చుకోవాలని సూచి ంచింది. విద్యా సంస్థల్లో హిజాబ్‌ను బ్యాన్ చేయాలని దాఖలైన పలు పిటీ షన్లలను కొట్టి పారేసింది. అయితే ఇటీవల ఉడిపి కాలేజీలో ఆరుగురు అమ్మా యిలు హిజాబ్ ధరించడం వల్ల వివాదం ముదిరిన విషయం తెలిసిందే. ఆ జిల్లాలో ఇవాళ స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటించారు. విద్యాసంస్థల్లో హిజాబ్ బ్యాన్ అంశంపై మంగళవారం త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. విద్యాసంస్థల్లో హిజాబ్‌పై విధించిన బ్యాన్‌ను కోర్టు సమర్థించింది. యూనిఫామ్‌ను ధరించడమనేది ప్రాథమిక హక్కులకు భంగం కాదని, కేవలం ఆంక్ష మాత్రమే అవుతుందని కోర్టు తెలిపింది. జస్టిస్ రీతు రాజ్ అవాస్తీ కోర్టు తీర్పును వెలువరించారు. ఫిబ్రవరి 5వ తేదీని జారీ చేసిన ప్రభుత్వ జీవోను నిర్వీర్యం 3వ..

### హిజాబ్‌పై కోర్టు ఆదేశం మత స్వేచ్ఛను రద్దు చేసింది: అసదుద్దీన్ ఒవైసీ



హిజాబ్ పై కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పు మతం, సంస్కృతి, వాక్‌స్వా తంత్ర్యం మరియు భావ ప్రకటనా స్వేచ్ఛపై ప్రాథమిక హక్కులను నిలిపి వేసిందని అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ మంగళవారం అన్నారు. ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకుని దాని మతపరమైన ఆచారాన్ని హైదరా బాద్ ఎంపీ గమనించారు నిషేధించారు. హైకోర్టు ఆదేశం పిల్లలు విద్య(మిగతా 3వ పేజీలో)



- ఇటీవలి ఎన్నికల్లో అందుకే కొందరికి టిక్కెట్లు నిరాకరించాం
- అందుకు తనదే బాధ్యత అన్న ప్రధాని మోడీ
- నాలుగురాష్ట్రాల్లో విజయంపై ప్రధాని మోడీకి సన్మానం
- ఉక్కెయిన్ పరిస్థితులపైనా చర్చలు

# ప్రజాస్వామ్యంలో వారసత్వానికి చోటు లేదు

**న్యూఢిల్లీ, మార్చి 15 (అక్షర వెలుగు):** వారసత్వ రాజకీయాలకు బీజేపీలో చోటు లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నిర్ద్వంద్వంగా ప్రకటించారు. వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాడుతోందని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ నేతల పిల్లలకు టిక్కెట్లు నిరాకరించడం జరిగితే దానికి తానే బాధ్యుడనని పేర్కొన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ అఖండ విజయం సాధించడంతో ఢిల్లీలోని అంబేడ్కర్ కేంద్రంలో బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా మోదీ వారసత్వ రాజకీయాల ప్రస్తావన చేశారు. ఉక్రెయిన్ రాజకీయాలు, కశ్మీర్ ఫైల్స్ సినిమాను కూడా మోదీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రజాస్వామ్యానికి వారసత్వ రాజకీయాలు అత్యంత ప్రమాదకరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దానిపై అంతా కలిసికట్టుగా పోరాడాలని భాజపా ఎంపీలకు సూచించారు. భాజపా నేతల్లో కొంతమంది పిల్లలకు టికెట్లు కేటాయించకపోవడానికి కూడా కారణం ఇదే అని మోదీ చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే కుటుంబంలో ఇద్దరికి టికెట్ రాలేదంటే అందుకు పూర్తి బాధ్యత తనదే అని పార్టీ నేతలకు స్పష్టం చేశారు. ఇతర పార్టీల్లో వారసత్వ రాజకీయాలపై పోరాడాలంటే ముందు సంస్థాగతంగా మనం దాన్ని అనుసరించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు గానూ భాజపా నేతలు మోదీ, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డాను సన్మానించారు. ఇద్దరికీ గజమాల వేసి సత్కరించారు. ఇటీవల విడుదలై బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన 'ది కశ్మీర్ ఫైల్స్' చిత్రంపై మోదీ ప్రశంసలు కురిపించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇలాంటి సినిమాలు తరచూ రావాలని ఆకాంక్షించినట్లు పేర్కొన్నాయి. అలాగే భాజపాకు తక్కువ ఓట్లు వచ్చిన నియోజకవర్గాల్లో 100 బూత్‌లను గుర్తించి.. పార్టీకి ఓటు వేయకపోవడానికి కారణాలేంటో గుర్తించాలని మోదీ.. ఎంపీలకు సూచించినట్లు పార్టీ నేత మనోజ్ తివారీ తెలిపారు. అంతేగాక భాజపా విజయానికి సహకరించినందుకు వారందరికీ కృతజ్ఞతలు చెప్పినట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ గంగ ద్వారా ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులు స్వదేశానికి తరలించిన విషయంపై కేంద్రమంత్రి ఎస్ జైశంకర్‌ఈ సమావేశంలో(మిగతా 5వ పేజీలో)

# బడ్జెట్ అంటే బ్రహ్మపదార్థం కాదు



- వనరుల సమకూర్పు మాత్రమే
- బడ్జెట్‌ను విమర్శించడం సహజమే
- అప్పులతో బాధపడాల్సిన అసవరం లేదు
- ద్రవ్యవినిమయ బిల్లు సందర్భంగా సిఎం కెసిఆర్ సమాధానం

**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** బడ్జెట్ అనేది నిధుల కూర్పు అని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ స్పష్టం చేశారు. ఇది ఓ రకంగా వనరుల సమకూర్చుకోవడం తప్ప మరోటి కాదన్నారు. అప్పులు అనేది కూడా ఆస్తులను సమకూర్చడమే అవుతుందన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ అనంతరం కేసీఆర్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. తన ఆరోగ్యం మంచిగా ఉండాలని కోరుకున్న సభ్యులకు వ్యక్తిగతంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్యం పరిణితి చెందే క్రమంలో చట్టసభల్లో జరగవలసిన చర్చల సరళి మరింత అభివృద్ధి కావాల్సిన అవసరం ఉందన్నారు. యువ నాయకత్వానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సక్రమైన చర్చలు జరిగితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. బడ్జెట్ అంటే బ్రహ్మపదార్థం అన్నట్టు, అంకెలు మాత్రమే చెప్తారని అన్నట్టు మన దేశంలో ప్రబలి ఉందన్నారు. పార్లమెంట్‌లో కానీ, వివిధ రాష్ట్రాల్లో బడ్జెట్ లో కానీ రెండు విషయాలు గమనిస్తాం. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతారు. అద్భుతమై నబడ్జెట్ అని అధికార సభ్యులు, పసలేని, పనికిమాలిన బడ్జెట్ అని విపక్ష సభ్యులు అంటారు. ఈ అభిప్రాయంలో మార్పు లేదు. సీట్లు మారినా కూడా ఇదే ధోరణి కొనసాగుతోంది. బడ్జెట్ అనేది నిధుల కూర్పు. ఈ సమకూర్చబడ్డ నిధులను ఎలా ఉపయోగించాలనేది కూడా ప్రధానం అని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, దేశ ఆర్థిక వ్యవస్థ కొత్తపుంతలు తొక్కుతోంది. మొట్టమొదటి దేశ బడ్జెట్ 190 కోట్లు.. దాంట్లో 91 కోట్లు రక్షణ రంగానికే. ఎంఏ పొలిటికల్ సైన్స్ చదివేటప్పుడు చెన్నారెడ్డి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. అప్పుడు ఏపీ బడ్జెట్ 680 కోట్లు. ఇప్పుడేమో లక్షల కోట్లలో మాట్లాడుతున్నామని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. చట్ట సభల్లో ప్రతి విషయంపై చర్చ జరగాల్సిన అవసరముందన్నారు. బడ్జెట్ పై ప్రతిపక్షాలు విమర్శించడం సహజమే నన్నారు. బడ్జెట్ అంటే అంకెలు మాత్రమే కాదన్నారు. బడ్జెట్ అంటే బ్రహ్మపదార్థం అన్నట్లు భావిస్తున్నారన్నారు. బడ్జెట్ అంటే అధికారపక్షం ఆహా అంటది..ప్రతిపక్షం పసలేదంటదన్నారు.బడ్జెట్ అంటే నిధుల కూర్పు అని అన్నారు. ప్రభుత్వానికి రెండు అధికారాలు ఉంటాయన్నారు. ఒకటి ట్యాక్స్ విధించే అధికారం..రెండవది అరెస్ట్ చేసే అధికారం అని అన్నారు. అప్పులను అప్పుగా చూడొద్దని.. వనరుల సమీకరణగా చూడాలన్నారు. అప్పుల్లో మన రాష్ట్రం దేశంలో 25వ స్థానంలో ఉందన్నారు. ఆర్థిక క్రమశిక్షణను కఠినంగా పాటిస్తున్నామన్నారు. మనకంటే ఎక్కువ అప్పులు చేస్తున్న రాష్ట్రాలు చాలానే ఉన్నాయన్నారు. మన అప్పుల శాతం 23 శాతమేనన్నారు. అప్పులపై భట్టికి ఆందోళన అవసరం లేదన్నారు. ప్రస్తుతం భారత దేశ అప్పు152 లక్షల కోట్లు అని అన్నారు. అవినీతిని పూర్తిగా నిర్మూలిం చామన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతోంద న్నారు. పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రాల ఉనికి లేకుండా చేస్తాం.. రాష్ట్రాలను అణిచివేస్తామనే దుర్మార్గ వైఖరితో కేంద్రం ఉందన్నారు. కేంద్రం ఇష్టమున్నట్లు నిధుల సమీకరణ చేసుకుంటుందన్నారు. రాష్ట్రాలకు ఇచ్చే నీతినే కేంద్రం పాటించాలన్నారు. కేంద్రం ఫర్ఫామెన్స్ సరిగ్గా లేదని..మనకంటే బ్యాడ్ గా ఉందన్నారు. నిధుల సమీకరణపై కేంద్రం ఆంక్షలు పెడుతుందన్నారు. కేంద్రం తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. రాష్ట్రం అప్పులపై రంది పెట్టుకోవాల్సిన(మిగతా 2వ పేజీలో)

- సెర్ఫ్ ఉద్యోగులకు కెసిఆర్ హామీ
- వారిని తిరిగి విధుల్లోకి తీసుకోనున్నట్లు ప్రకటన
- దళితబంధుతో 40వేల కుటుంబాలకు లబ్ధి: కెసిఆర్
- జివో 111 అర్థరహితం..ఎత్తేస్తాం
- అసెంబ్లీలో ప్రకటించిన సిఎం కెసిఆర్
- ఉక్రెయిన్ వైద్య విద్యార్థులకు శుభవార్త
- వారి చదువులు పూర్తయ్యేలా ఇక్కడే ఆదరిస్తాం
- అసెంబ్లీ వేదికగా సిఎం కెసిఆర్ ప్రకటన
- కెసిఆర్‌కు కుటుంబ అభివృద్దే ముఖ్యం
- బంగారు భారత దేశం అంటూ గొప్పలు చెబుతున్నారు
- దేశంలో ఫెడరలిజం ప్రమాదంలో పడింది

అక్షర వెలుగు 5

# రాజ్యాంగ పరిరక్షణకు బిజెపి 17న దీక్ష



- ముగ్గురు ఎమ్మెల్యేల సస్పెన్షన్‌పై నిర్ణయం
- బిజెపి శ్రేణులంతా పాల్గొంటారని వెల్లడి

**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** అప్రజాస్వామికంగా బీజేపీ ఎమ్మెల్యేలను శాసనసభ నుంచి సస్పెండ్ చేసినందుకు నిరసనగా ఈ నెల 17న ఇందిరా పార్క్ దగ్గర రాజ్యంగ పరిరక్షణ దీక్ష చేపట్ట నున్నట్లు బిజెపి ప్రకటించింది. ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్ష చేపడుతామని, ఈ కార్యక్రమంలో బీజేపీ (మిగతా 2



## త్వరలో గర్భిణీలకు కెటిఆర్ న్యూట్రిషియన్ కిట్
### మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడి

**హనుమకొండ,మార్చి 15 (అక్షర వెలుగు):** గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషకాహారం అందించేందుకు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి 'కేసీఆర్ న్యూట్రిషియన్ కిట్' పథకాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. మంగళవారం నగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో పథకాలను తీసుకొచ్చారని, ఇప్పుడు అలాంటి ఓ మంచి పథకాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు 9 జిల్లాల్లోని గర్భిణీ స్త్రీలు, బాలింతలలో రక్తహీనత సమస్య ఎక్కువగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని, ఈ లోపాన్ని నివారించేందుకు కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లను అందించనున్నటు(మిగతా 2వ పేజీలో)

# కెసిఆర్‌కు మోడీ జట్కా తగిలింది

### అందుకే యశోదాలో పడ్డాడు: అర్వింద్



**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** బీజేపీ నాలుగు రాష్ట్రాల్లో గెలిచి చౌకా కొడితే.. కేసీఆర్‌కు జట్కా తగిలి యశోదా ఆస్పత్రిలో చేరాడని బీజేపీ ఎంపీ అర్వింద్ అన్నారు. ఆ జట్కా వల్లే అసెంబ్లీలో పూనకం వచ్చినట్లు మాట్లాడడని ఆయన ఎద్దేవా చేశారు. బడ్జెట్ అనేది పబ్లిక్ ఫండ్ అని మా అందరికీ తెలుసు. కానీ తెలంగాణలో మాత్రం అది ఫ్యామిలీ ఫండ్ అయిందని ఎద్దేవా చేశారు. జీడీపీలో రాష్ట్రం ఫస్ట్ ప్లేస్‌లో ఉందన్నారని... కానీ తెలంగాణ స్థానం ఏడని అన్నారు. కేసీఆర్ వచ్చాక జీడీపీ పెరగలే.. అప్పులు పెరిగాయని విమర్శించారు. కేసీఆర్ మొన్న ప్రకటించిన నోటిఫికేషన్లు.. బీజేపీ భయంతోనే చేశారు. కేసీఆర్‌కు మోడీ అంటే భయంపట్టుకుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యయం డబుల్ ఎందుకు అయిందో (మిగతా 2వ

# బతికుండగానే భూ బదలాయింపు

### ఆందోళనతో విచారణకు దిగిన ఆర్డీవో

**సంగారెడ్డి, మార్చి 15 (అక్షర వెలుగు):** జిల్లాలోని వట్‌పల్లి తహాశీల్దార్ కార్యాలయంలో అక్రమాలు బయటపడ్డాయి. బిజిలిపూర్ గ్రామస్థురాలు ఆరుగొండ విరమణెమ్మకు చెందిన రెండెకరాల భూమిని ఆమె బతికుండగానే అదే గ్రామానికి ఆరుగొండ సంగీత పేరుపై అధికారులు అక్రమంగా పౌతి మార్పు చేశారు. భాదితురాలు వీరమణెమ్మ చనిపోయిందంటూ మండల తహాశీల్దార్ మరణధ్రువీకరణ పత్రం సృష్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశాడు. విషయం తెలిసిన బాధితురాలు మీరమణెమ్మ తీవ్ర మనస్థాపానికి గురై తహాశీల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ డబ్బాతో ఆందోళనకు దిగింది. మణెమ్మకు గ్రామస్థులు మద్దతు తెలిపారు. విషయం తెలిసిన ఆర్డీఓ విక్టర్ ఈ వ్యవహారంపై విచారణ చేపట్టారు. మండల తహాశీల్దార్‌పై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు.



# ఫీల్డ్ అసిస్టెంట్లకు న్యాయం జరిగింది

### సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన: ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మంగళవారం అసెంబ్లీలో సీఎం కేసీఆర్ 7,600 మంది ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకుంటాం అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, కన్వీనర్ గుజ్జ కృష్ణ సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ల జీవితాల్లో సీఎం కేసీఆర్ కొత్త వెలుగులు నింపుతూ వారికి ఉద్యోగ భద్రత కల్పించడం సంతోషకరమన్నారు. సెర్ఫ్ ఉద్యోగులు, ఐకేపీ, వీఓఏలకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు అందజేస్తామని అసెంబ్లీ లో సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇందుకు ఎంతగానో కృషి చేసి, సీఎం కేసీఆర్‌ను ఒప్పించి తమకు బాసటగా నిలిచిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని రాష్ట్ర వీఓఏల సంఘం అధ్యక్షురాలు మాధవి నేతృత్వంలో పలువురు ఉద్యోగులు అసెంబ్లీ లాబీల్లో కలిశారు. సందర్భంగా మంత్రికి వారు తమ కృతజ్ఞతలు తెలిపారు. సెర్ప్, ఐకేపీ, ఉద్యోగులు, వారి కుటుంబాలు జీవితాంతం గుర్తు పెట్టుకుంటాయన్నారు.

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

## మండలిలో ఛైర్మన్‌కు నూతన్ ఛాంబర్

ప్రారంభించిన గుత్తా సుఖేందర్ రెడ్డి

అభినందించిన మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** తెలంగాణ శాసన మండలిలో చైర్మన్ నూతన ఛాంబర్‌ను గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన ఛాంబర్‌లో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చైర్మన్ సుఖేందర్ రెడ్డిని మిగతా ఎమ్మెల్సీలు కుర్చీలో కూర్చోబెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెస్ ప్రభాకర్ రావు, ఎమ్మెల్యే భాస్కర్ రావు, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డాక్టర్ నరసింహా చార్యులు, నల్గొండ జడ్పీ లీడర్ పాశం రాంరెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శాసన మండలి చైర్మన్‌గా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన గుత్తా సుఖేందర్ రెడ్డికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుభాకాంక్షలు, తెలిపి అభినందించారు. శాసన మండలిలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడారు. చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనకు 30 ఏండ్లుగా తెలుసని, వారు సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉన్నారని, మూడు సార్లు ఎంపీగా, రెండుసార్లు ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారన్నారు. రెండుసార్లు శాసన మండలి చైర్మన్ గా ఏకగ్రీవం కావడం వారి ప్రతిభకు, సమర్ధతకు నిదర్శనమన్నారు. ప్రజలతో మమేకమై, సుదీర్ఘ ప్రజాజీవితం గడుపుతూ, మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. సుఖేందర్ రెడ్డికి అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు మంత్రి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## హిజాబుపై కర్ణాటక హైకోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి..)
చేయడంలేదని కోర్టు చెప్పింది. కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో హిజాబ్ నిషేధాన్ని సవాలు చేస్తూ దాఖలైన వివిధ పిటిషన్లను కర్ణాటక హైకోర్టు మంగళవారం కొట్టి వేసింది. ముస్లిం మహిళలు హిజాబ్ ధరించడం ఇస్లాం ప్రకారం ముఖ్యమైన మతపరమైన ఆచారంలో భాగం కాదు. పాఠశాల యూనిఫాం ధరించడం సహేతుకమైన పరిమితి మాత్రమే, దీనిని విద్యార్థులు అభ్యంతరం చెప్పలేరు. యూనిఫాం ధరించడంపై జీవో జారీ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని హైకోర్టు ఇచ్చిన సంచలన తీర్పులో పేర్కొంది. పాఠశాల యూనిఫాం ధరించడం అనేది విద్యాసంస్థల ప్రొటోకాల్ అని, దీన్ని విద్యార్థులంతా తప్పనిసరిగా పాటించాల్సిందేనని హైకోర్టు పేర్కొంది. హైకోర్టు ఫుల్ బెంచ్ ఫిబ్రవరి 10వతేదీ హిజాబ్ పిటిషన్‌లపై విచారణను ప్రారంభించింది. రెండు వారాల పాటు వాదనలు విన్న హైకోర్టు ఫిబ్రవరి 25వతేదీన తీర్పును రిజర్వ్ చేసింది. పాఠశాల, కళాశాల క్యాంపస్‌లలో హిజాబ్‌ను నిషేధించాలనే నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వం ఆమోదించింది. దీనిపై ఉడిపిలోని బాలికల ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థినులు ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ పిటిషన్లు సమర్పించారు. కౌంటర్‌లో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం హిజాబ్ ముఖ్యమైన మతపరమైన ఆచారం కాదని వాదించింది. దీంతో కర్ణాటక హైకోర్టు విద్యాసంస్థల్లో సంప్రదాయ వస్త్రధారణపై ప్రభుత్వం విధించిన నిషేధాన్ని కోర్టు సమర్థించింది. కాగా కర్ణాటక హైకోర్టు తీర్పుపై పిటిషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.

## కెసిఆర్‌కు మోడీ జట్కా తగిలింది

(మొదటి పేజీ తరువాయి..)అడ్వైజరీ కమిటీకి చెప్పలేదు. అంతేకాకుండా డీపీఆర్ కూడా ఇవ్వలేదు. అందుకే ఆ ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఇవ్వలేదు. బోర్లకు మీటర్లు పెట్టమని కేంద్రం చెప్పలేదు. పెట్టడం, పెట్టకపోవడం మీ ఇష్టం. ఏది ఏమైనా రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వాల్సిందే. ఐఏఎస్ ఆఫీసర్లను మీ పార్టీ కోసం ఇష్టానుసారంగా వాడుకుంటున్నారు. హిజాబ్ పేరుతో మతకలహాలు మీరు రేపుతున్నారు. విద్యార్థులకు యూనిఫాం ఉంటే.. అందరూ వేసుకోవాల్సిందే. బంగారు తెలంగాణ అని చెప్పి.. గంజాయి తెలంగాణగా మార్చారు. నీ బిడ్డకు పట్టిన గతే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నీ కొడుకుకు కూడా పట్టిస్తాం. ఫార్మాసిటీ, ఎడ్యుకేషన్ సిటీ అని అప్పుడెప్పుడో చెప్పిండు, కానీ ఇంతవరకు ఏం చేయలేదని అర్వింద్ అన్నారు.

## త్వరలో గర్భిణీలకు కెటిఆర్ న్యూట్రిషియన్ కిట్

(మొదటి పేజీ తరువాయి..) మంత్రి పేర్కొన్నారు. ఈ కిట్ల ద్వారా ప్రతి సంవత్సరం లక్షా ఇరవై వేల మంది మహిళలు ప్రయోజనం పొందనున్నారని ఆయన తెలిపారు. అందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఎంపిక చేసినందుకు సీఎం కేసీఆర్ కు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## మారుతున్న రాజకీయ సమీకరణాలు !

పాదయాత్రలతో ప్రజల్లో వెలుతున్న నేతలు

కెసిఆర్‌కు దీటుగా ఎదగడమే లక్ష్యంగా ప్రణాళికలు

**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కొత్తగా రాజకీయ పార్టీలు బల ప్రదర్శనలకు తెలంగాణ వేదికగా మారుతోంది. ఇంతకాలం టిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం లేదనుకుంటున్న దశలో అనూహ్యంగా బిజెపి దూసుకుని వచ్చి దుబ్బాకతో తొలిదెబ్బ కొట్టింది. తరవాత జిహెచ్‌ఎంసి, హుజూరాబాద్‌లతో మలిదెబ్బ కొట్టింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ కావడంతో ఒక్కసారిగా రాజకీయాలు మారాయి. ఆయన కూడా అనేక కార్యక్రమాలతో దూకుడుగా సాగుతున్నారు. ఇక వైసిపి తెలంగాణపార్టీతో వైఎస్ షర్మిల ప్రజాప్రస్థానం పేరుతో యాత్రలకు శ్రీకారం చుట్టారు. ఇదే సమయంలో ఆయా పార్టీలు యాత్రకలు శ్రీకారం చుట్టబోతున్నాయి. ప్రజల్లో తమ బలం పెంచుకునే ప్రయత్నంలో ఉన్నాయి. ఆమె తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతానని అంటున్నారు. అయితే ఆమె పాత్ర పరిమితమే అన్నది ముున్ముందు తేలనుంది. అయితే తాజా రాజకీయాలు ఏ మేరకు ప్రజల అవసరాలను, ఆకాంక్షలను తీరుస్తాయన్నది మున్ముందు జరిగే పరిణామాలను బట్టి అంచనా వేయాల్సి ఉంది. ఇంతకాలం అధికార టిఆర్‌ఎస్‌కు తిరుగులేకుండా పోయింది. అయితే బిజెపి అధ్యక్షుడిగా బండి సంజయ్ నియామకం, దుబ్బాక గెలుపుతో కొంత పరిస్థితిలో మార్పులు గోచరించాయి. కెసిఆర్ మీద ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకునే ప్రతయ్నంలో ఇప్పుడు అన్ని పార్టీలు నిమగ్నం అయ్యాయి. తెలంగాణలో పిసిసి చీఫ్‌గా రేవంత్‌రెడ్డి నియామకంతో మళ్లీ కాంగ్రెస్ రాజకీయాల్లో అనూహ్య మార్పులు కనిపించ బోతున్నాయి. యువకుడైన రేవంతం పట్ల యూత్ అట్రాక్ట్ అవుతోంది. కాంగ్రెస్‌లో ఉన్న గ్రూపులు కూడా ఆయనతో కలసి రావాల్సి ఉంటుంది. గతంలో లాగా గోచీ గుంజె ప్రయత్నాలు సాగకపోవచ్చు. ఎందుకంటే మారుతున్న రాజకీయ పరిణామ క్రమంలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా రేవంత్ సమీకరణాలను మార్చుకునే అవకాశం ఉంది. యూత్‌లో మంచి పాలోయింగ్ ఉండడం, మాస్ లీడర్‌గా పేరుండడం, మంచి వక్త కావడం ఆయనకు కలసి వచ్చే అవకావం ఉంది. అంతే గాకుండా కాంగ్రెస్‌ను వీడిన వారు సైతం వెనక్కి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో దివంగత వైఎస్ తనయ షర్మిల ఓ రాజకీయ పార్టీని ప్రారంభించారు. అయితే ఆమె కేవలలం వైఎస్ అభిమానులను మాత్రమే అట్రాక్ట్ చేయగలదు. తెలంగాణలో ఇప్పుడు పరిస్థితుల్లో ఆంధ్రా నాయకులకు పెద్దగా అంద దక్కక పోవచ్చు. కాంగ్రెస్ అసంతృప్తులు కూడా ఇప్పుడు రేవంత్‌ను అనుసరించడం ఖాయం. అలాగే వైఎస్ అభిమానులు కూడా రేవంత్ వెంటే ఉండడానికి ఇష్టపడతారు. ఎందుకంటే షర్మిలకు ఉన్న మైనస్ పాయింట్లు అనేకం ఉన్నాయి. ఇకపోతే తెలంగాణ ఉద్యమంలో ముందువరసలో ఉన్న అనేకమంది ఉద్యమకారులు, యువత, నిరుద్యోగులు రేవంత్‌ను అనుసరించే అవకాశాలు కనిపి స్తున్నాయి. ఉద్యమ సమయంలో అందరినీ కదిలించిన ప్రొఫెసర్ కోదండరామ్ సైతం వెనకబడిపోయారు. ఆయన ఎలాంటి పిలుపు ఇచ్చినా పెద్దగా స్పందన రావడం లేదు. ఈ దశలో మరో సంఘటిత రైతాంగ ఉద్యమం అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్ అన్నారు. దోపిడీ నుంచి రైతులకు రక్షణ కోసం కొత్త ఉద్యమానికి అందరూ ఏకం కావాలని ఢిల్లీలో జరుగుతున్న రైతుల పోరాటం చెబుతోందని కోదండరామ్ అంటున్నారు. నిజానికి గత 9నెలలుగా రైతులు అరెస్టులను తట్టుకుని పోరాడుతున్నా..మోడీని ప్రభావితం చేయలేక ప ఓయారు. ప్రజలలను ఆకట్టుకోలేక పోయారు. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్ రాజకీయ వ్యూహాలను తక్కువగా అంచనా వేయలేం. ఎపిలో జగన్‌కన్నా కెసిఆర్ మంచి రాజకీయ వ్యూహకర్త. ఆయన ముందు ఎవ్వరైనా దిగదుడుపే. ఆయన పాచిక వేసారంటే తట్టుకోవడం కష్టమే. ఈటెలను బటయకు పంపినా దాని ప్రభావం పడకుండా జాగ్రత్త పడ్డారు. అందుకే ఎదుటి పక్షాలను దునుమాడే లక్ష్యంతో టిఆర్‌ఎస్ గతంలో ఎప్పుడూ లేనంతగా దృష్టి సారించింది. చివరి గెలుపు వరకు వ్యూహాత్మకంగా అడుగుల వేసేలా పార్టీ శ్రేణులను కెసిఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రాంతీయ పార్టీలతో కలిసి ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తానని గతంలోనే ప్రకటించిన కెసిఆర్ ఇప్పుడు తాజా రాజకీయల నేపథ్యంలో మరోమారు చురుకుగా వ్యవహరించడం ద్వారా జాతీయ రాజకీయాలపై ఫోకస్ పెడతారా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేం. అవసరమైతే జాతీయ పార్టీ పెడతానని అప్పట్లోనే వెల్లడించారు. కేటీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళతారనే ప్రచారమూ నేటికీ జరుగుతోంది. అయితే, కేంద్రంలో బీజేపీ నేతృత్వంలో పూర్తి మెజారిటీ ఉన్న ప్రభుత్వం కావడంతో కేసీఆర్ అడుగులు ముందుకు పడలేదు. ఇటీవలి ఎన్నికల ఫలితాలు కూడా కొంత వెనక్కి తగ్గేలా చేశాయి. మమతా బెనర్జీ మళ్లీ కాలుదువ్వుతున్నా అందుకు తగ్గ పరిస్థితులు లేవు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ సమీకరణాలు ఎలా ఉంటాయన్నది చూడాలి.

## పెట్రో ధరలు పెరిగితే రాష్ట్రాలపై మరింత భారం




ప్రత్యామ్నాయాలు ఆలోచించాలని సూచనలు

ఉమ్మడిగా ఎదుర్కొనే దిశగా ఆలోచన

**న్యూఢిల్లీ, మార్చి 15 (అక్షర వెలుగు):** రానున్న కాలంలో పెట్రో,గ్యాస్ ధరలపెంపు రాష్ట్రాలపై కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా భారం పడనుంది. రవాణారంగ మరింత భారం కావడం, ఆర్టీసీ ఛార్జీలు పెరగడం ఖాయం. ఇది ఓ రకంగా ప్రజల్లో ఆయా ప్రభుత్వాలపై తీవ్ర వ్యతిరేక రానుంది. కరోనాను సమర్థంగా నిలువరించడం లోనూ కేంద్రం విఫలమైందని విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. జాతీయ భద్రతను కాపాడడంలో, అంతర్జాతీయ సంబంధాల్లో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని దుయ్యబడుతున్నారు. సాగునీటి విధానాల్లో కేంద్రంలోని ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఉమ్మడి ఎపి నేతలు మండిపడుతున్నారు. 2,21,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం ఉన్నా.. 1,80,000 మెగావాట్లను మాత్రమే దేశం వినియోగించు కుంటోందని, సగం దేశం చీకట్లో మగ్గుతోందని గతంలో కెసిఆర్ పదేపదే ఆరోపించారు. మిగులు విద్యుత్‌ను కూడా వినియోగించుకోలేని దౌర్భాగ్యంలో ఉన్నామని అంటున్నారు. ఈ విషయాలను ఉమ్మడిగి పార్లమెంటులో ఎదుర్కోవాలని చూస్తున్నాయి. ఇటీవలి ఫలితాలతో బిజెపి మరింత ధృడంగా మారింది. ఈ క్రమంలో ఉమ్మడిగా కేంద్రాన్ని నిలదీయాలని చూస్తున్నాయి. దేశంలో 70 వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నాయని, కానీ, సాగునీటిని పూర్తిగా వినియోగించుకోవడం లేదని మండిపడ్డారు. జీఎస్టీ పరిహారం ఇచ్చేది లేదని, కావాలంటే రాష్ట్రాలు అప్పులు చేసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడంపై ఆర్థిక మంత్రి హరీష్ రావు కూడా మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ ప్రత్యామ్నాయం కోసం ఇదే సరైన సమయమని దేశంలోని అనేక పార్టీలు యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో దేశ రాజకీయాల్లో ఇప్పుడు బిజెపిని ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఎపిలో మాత్రం విద్యుత్ మీటర్ల బిగింపును ప్రభుత్వమే ముందుకు తీసుకుని వెళ తోంది. వ్యవసాయం రాష్ట్రాల సబ్జెక్టు అయినా వాటిని సంప్రదించకుండా ఆర్డినెన్స్‌లు తేవడం సమాఖ్య వ్యవస్థకు విఘాతం అని విపక్షాలు ముక్తకంఠంతో నినదిస్తున్నాయి. బిల్లులపై చర్చ సమయం లోనూ ప్రతిపక్షాల అభ్యంతరాలను కేంద్రం ఖాతరు చేయలేదని మండి పడుతున్నాయి. వ్యవసాయ బిల్లులు రెండూ ప్రధాని మోడీ చెబుతున్నట్లు రైతులకు స్వేచ్ఛను కల్పించవు. రైతులను కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు బానిసలుగా మారుస్తాయి. కాంట్రాక్టు, కంపెనీ సేద్యం దూకుడు పెంచుతాయి. రైతులకు ఇప్పుడు దక్కుతున్న కనీస మద్దతుధర దక్కదు. ఆహార భద్రతకు ముప్పు తెస్తాయి. వ్యవసాయ రంగానికి, రైతులకు, ప్రజలకు నష్టం చేసే బిల్లుల ను కేంద్రం మంకు పట్టుదలతో తేవడానికి వెనుక కార్పొరేట్ల ఆశ్రితపక్షపాతం కనిపిస్తోందని విపక్షాలు ముక్తకంఠంతో నినదిస్తున్నా కేంద్రం మెదలు వంచలేక పోతున్నాయి. తమది రైతు ప్రభుత్వమని చెబుతున్న వైసిపి...కేంద్రంలో బిజెపితో అంటకాగేందుకు, రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టేందుకు వెనుకాడడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రైతులను కన్నీరు పెట్టించే రాజ్యాంగ వ్యతిరేక చట్టాలను రైతులు, ప్రజలందరూ తిప్పి కొట్టాలన్న డిమాండ్ వస్తోంది. మరోవైపు అధ్యక్ష పాలనకు బిజెపి పావులు కదుపుతోందన్న వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం జాతీయ పార్టీలే పోటీ చేసే అవకాశం ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికలకే ప్రాంతీయ పార్టీలు పరిమితం కావాల్సి ఉంటుంది. జాతీయ పార్టీలుగా పాలన చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజల అవసరాలు గుర్తించడంలో విఫలమయ్యా యని ఇతర పార్టీలు పదేపదే విమర్శిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వంపై అందరికీ వ్యతిరేకత ఉన్నా గంట కట్టేదెవరన్న పద్ధతిలో రాజకీయాలు నడుస్తున్నాయి.

## బిజెపి ఎమ్మెల్యేల సస్పెన్షన్ ఎత్తివేతకు నో

స్పీకర్‌ను కలిసిన ముగ్గురు ఎమ్మెల్యేలు

అసెంబ్లీలో పాల్గొనే అవకాశం

కోల్పోయిన సభ్యులు



**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** బీజేపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ సమావేశాలకు స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి అనుమతించలేదు. సస్పెన్షన్ ఎత్తివేతను స్పీకర్ తిరస్కరించారు. అసెంబ్లీ నుంచి సస్పెన్షన్‌కు గురైన ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు రఘునందన్ రావు,ఈటల రాజేందర్, రాజాసింగ్ ఇవాళ స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డిని కలిశారు. హైకోర్టు ఆదేశాల మేరకు వారు అసెంబ్లీకి వెళ్లి స్పీకర్‌ని కలిశారు. తమ సస్పెన్షన్ పై ఈ ముగ్గురు ఎంఎల్ఎలు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. సస్పెన్షన్‌పై స్పీకర్‌దే తుది నిర్ణయమని హైకోర్టు పేర్కొంది. స్పీకర్‌ను కలవాలని హైకోర్టు ఎమ్మెల్యేలకు సూచించింది. దాంతో వారు స్పీకర్‌ను కలిసి కోర్టు ఉత్తర్వుల కాపీ ని అందచేసారు. ఉత్తర్వులు ఎప్పుడు వచ్చాయని స్పీకర్ వారిని అడిగారు. సోమవారం సాయంత్రం వచ్చాయని చెప్పినట్టు ఎమ్మెల్యే రఘునందన్ రావు వివరించారు. ఏమైనా చెప్పేది ఉందా అని స్పీకర్ అడగటంతో వారు తమ వాదనలు వినిపించారు. తాను, ఈటల రాజేందర్ తమ తమ స్థానాల నుంచి కదలలేదని స్పీకర్‌కు వివరించినట్టు రఘునందన్ రావు చెప్పారు. అయితే ఎమ్మెల్యేల అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారు. వారిని సభలోకి అనుమించేదిలేదని స్పష్టం చేశారు. దాంతో వారు అసెంబ్లీ నుంచి తిరిగి వెళ్లిపోయారు. దీంతో ఈ అసెంబ్లీ సమావేశాల్లో వారు పాల్గగోనే అవకాశం లేకుండా పోయింది. మంగళవారంతో సభాసమావేశాలు ముగియనున్నాయి. స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి కోర్టు ఆదేశాల ప్రకారం నడుచుకున్నారే కానీ, ప్రజాస్వామ్య స్ఫూర్తి ని గౌరవించలేదని ఎమ్మెల్యే రఘునందన రావు వ్యాఖ్యానించారు. రేపు టీఆర్ఎస్ ని చూసి నవ్వే రోజు వస్తుందన, ప్రజలే వారిని శిక్షిస్తారని బీజేపీ ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించారు.

## రాజ్యాంగ పరిరక్షణకు బిజెపి 17న దీక్ష

(మొదటి పేజీ తరువాయి..) ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ చట్ట సభ్యులు, జిల్లా నేతలు, పార్టీ ప్రతిధులంతా పాల్గొంటారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తదితరులు తెలిపారు. దేశ శాసన వ్యవస్థలో ఇవాళ బ్లాక్ డే అని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకుండా తమను సస్పెండ్ చేయడంపై హైకోర్టును ఆశ్రయించగా.. ధర్మాసనం తమను స్పీకర్ ను కలవాల్సిందిగా సూచించిందని చెప్పారు. అయితే కోర్టు తీర్పు కాపీని చూసిన స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి.. తన నిర్ణయంలో మార్పు లేదని, తమను సభలోకి అనుమతించడం లేదని స్పష్టం చేశారని అన్నారు. తమ అభ్యర్థనను ఒక్క నిమిషంలోనే తిరస్కరించారని, ఇదే తన నిర్ణయమని చెప్పి స్పీకర్ తన కార్యాలయం నుంచి సభలోకి వెళ్లిపోయారని చెప్పారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని స్పీకం పరిగణనలోకి తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. బడ్జెట్ సమావేశాలు మొదలైన తొలి రోజున తాము కేవలం నల్ల జెండాలతో సభకు హాజరయ్యామని, అవేమీ నిషేధ వస్తువులు కాదని అన్నారు. తాము సభా మర్యాదలను ఎక్కడా ఉల్లంఘించలేదని రఘునందన్ చెప్పారు. స్పీకర్ కు రాజకీయాలు ఆపాదించడం తమకు ఇష్టం లేదని, కానీ ఆయన ఉద్దేశపూర్వకంగానే తమపై సస్పెన్షన్ ఎత్తేయలేదని భావిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యేల హక్కులను కాపాడాల్సిన స్పీకర్.. ఆ పని చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన నిర్ణయాన్ని అప్రజాస్వామికంగా భావిస్తున్నామని, తమ గొంతుకను సభలో వినిపించకుండా చేయడం కోసమే సస్పెండ్ చేసి బయటకు పంపారని రఘునందర్ ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఉత్తర కొరియా నియంత కిమ్ లా వ్యవహరిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. అధికార బలాన్ని చూసుకుని సభా సంప్రదాయాలను మంటగలుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మొదలైన తొలి రోజునే సభ నుంచి బీజేపీ ఎమ్మెల్యేలు రాజా సింగ్, రఘునందర్ రావు, ఈటల రాజేందర్.. ముగ్గురినీ స్పీకర్ సస్పెండ్ చేశారు. వారు సభలో నిరసన తెలుపగా.. ఈ సెషన్ మొత్తం సస్పెండ్ చేస్తున్నట్లు ఆదేశించారు. దీంతో వారు తమను సభలోకి అనుమతించేలా స్పీకర్ కు సూచించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు ధర్మాసనం స్పీకర్ ను కలిసి తమ వాదనలను వినిపించాల్సిందిగా నిన్న తీర్పు చెప్పింది. దీంతో ఆ తీర్పు కాపీతో బీజేపీ ఎమ్మెల్యేలు ముగ్గురు.. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో భేటీ అయ్యారు. అయితే బీజేపీ ఎమ్మెల్యేల అభ్యర్థనను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తిరస్కరించారు. మీడియా పాయింట్ దగ్గర కూడా ఎమ్మెల్యేలు మాట్లాడవద్దని తెలిపారు. దీంతో అసెంబ్లీ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకుని ముగ్గురు అక్కడ మీడియాతో మాట్లాడారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయానికి తాము రాజకీయాలు ఆపాదించాలని అనుకోవడం లేదని, అయితే ప్రజాస్వామ్య స్ఫూర్తిని పరిగణనలోకి తీసుకుని తమను సభలోకి రానీయకపోవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలను అనుమతించేందుకు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి నిరాకరించడంపై ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో తమకు కేటాయించిన సీట్లలో నిలబడితే సస్పెండ్ చేయటం అనైతికమని మండిపడ్డారు. సభా సంప్రదాయాలను మంటగలిపే విధంగా స్పీకర్ వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉద్యమాన్ని తూలనాడిన మంత్రితో ఉద్యమకారులను సస్పెండ్ చేయించటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను తరిమి తరిమి కొడతామన్న వ్యాఖ్యలను సీఎం మర్చిపోయినట్లున్నారని తెలిపారు. తెలంగాణలో చంద్రశేఖర్‌రావు రాజ్యాంగాన్ని అమలు చేసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన వారే బాధ్యత మర్చిపోయి ప్రవర్తిస్తున్నారన్నారు. కేసీఆర్ అహంకారాన్ని బొందపెట్టే అతింత నిర్ణేతలు ప్రజలే అని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో సీఎం కేసీఆర్‌ను చూసి ప్రజలు నవ్వుకునే రోజు వస్తుందని బీజేపీ ఎమ్మెల్యే రఘునందనరావు అన్నారు. మేము ముగ్గురమే కావొచ్చు.. మంద బలంతో మమల్ని శాసించలేరని హెచ్చరించారు. స్పీకర్ కుర్చీని కేసీఆర్ రాజకీయాలకు వాడుకోవటం దుర్మార్గమన్నారు. శాసనసభలో అవమానాలకు భవిష్యత్‌లో టీఆర్ఎస్ సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. హైకోర్టు ఉత్తర్వులపై స్పీకర్ తిరస్కరించటాన్ని చీకటి రోజుగా భావిస్తున్నామని అన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకే స్పీకర్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హక్కులను కాపాడాల్సిన వారే కాలరాయటం బాధాకరమన్నారు. మా మా సీట్లలో కూర్చుంటే ఎలా సస్పెండ్ చేస్తారు. హైకోర్టు ఉత్తర్వులపై మా వాదనలతో స్పీకర్ ఏకీభవించలేదు. గతంలో నల్ల, ఆకుపచ్చ కండువాలు వేసుకుని వచ్చిన విషయాన్ని స్పీకర్‌కు గుర్తుచేశామని తెలిపారు. స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఎమ్మెల్యే రఘునందనరావు వెల్లడించారు

### స్పీకర్‌ను కంట్రోల్ చేస్తున్న కెసిఆర్

ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాటల్లో భయం కనిపించిందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. స్పీకర్‌తో భేటీ తర్వాత ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ స్పీకర్‌ను ఎంత టార్చర్ పెడుతున్నారో అర్థం అవుతుందని వ్యాఖ్యలు చేశారు. పోడియం దగ్గరకు రాని.. ఈటల, రఘునంద నరావులను సస్పెండ్ చేయటం అన్యాయ మన్నారు. సీఎం కేసీఆర్ ప్లాన్‌ను స్పీకర్ అమలు చేశారని ఆరోపించారు. ఏపీ అసెంబ్లీలో 10 మంది ఎమ్మెల్యేలు గొడవ చేసినా సస్పెండ్ చేయలేదని తెలిపారు. నిజాంలు ఎంత దౌర్జన్యం చేశారో ఇప్పుడూ కేసీఆర్ అదే చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల రక్తం తాగుతోన్న కేసీఆర్‌ను దించుతామని హెచ్చ రించారు. ఈటల వస్తే కేసీఆర్ చేసిన పాపాలు బయట పెడతారనే సభలోకి రానివ్వడం లేదని ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యానించారు.

## విధుల్లోకి ఐపిఎస్ అభిషేక్ మహంతి



**హైదరాబాద్,మార్చి15 (అక్షరవెలుగు):** ఐపీఎస్ అభిషేక్ మొహంతిని ప్రభుత్వం విధుల్లోకి తీసుకుంది. అభిషేక్ మొహంతిని కేంద్రం ఏపీ కేడర్‌కు కేటాయించింది. అయితే ఏపీకి కేటాయించడాన్ని కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్‌లో అభిషేక్ సవాలు చేశారు. అభిషేక్‌ను తెలంగాణకు కేటాయించాలని గతంలో క్యాట్ ఉత్తర్వులు ఇచ్చింది. ట్రైబ్యునల్ ఉత్తర్వులు అమలుకావడం లేదని కోర్టు దిక్కరణ పిటిషన్‌ను ఆయన వేశారు. అభిషేక్‌ను తెలంగాణ కేడర్‌కు తీసుకున్నట్లు హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. నిన్న జీవో 583 జారీచేసినట్లు హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ తెలిపారు.

## మేయర్‌ను అడ్డుకున్న బిజెపి నేతలు



**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మికి నిరసన సెగ తగిలింది. ఐఎస్ సదన్ డివిజన్‌లో పలు కార్యక్రమాలలో హైదరాబాద్ మేయర్ పాల్గొన్నారు. ఈ క్రమంలో మేయర్‌ను బీజేపీ నేతలు అడ్డుకున్నారు. అధికారిక పర్యటనకు సమాచారం ఇవ్వరా అంటూ మేయర్ విజయలక్ష్మిని ఐఎస్ సదన్ కార్పొరేటర్ శ్వేతమధుకర్ రెడ్డి నిలదీశారు. మేయర్‌తో బీజేపీ నేతలు వాగ్వాదానికి దిగారు. దీంతో మేయర్ విజయలక్ష్మి అక్కడి నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు.

## పేద విద్యార్థుల కోసం కోచింగ్ సెంటర్లు పెట్టాలి

అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన అక్బరుద్దీన్



**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** తెలంగాణలో 80వేలకు పైగా ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇస్తున్నట్లు చేసిన ప్రకటనను అసెంబ్లీ వేదికగా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ స్వాగతించారు. నిరుపేదలు, సామాన్యులకు భారం తగ్గించేందుకు ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లును సీఎం ప్రవేశ పెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఖాళీ పోస్టుల భర్తీపై సర్కారు ప్రకటన చేయటం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం కేసీఆర్ అవసరం ఎంతో ఉందన్నారు. ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న ఉర్దూ మీడియం విద్యార్థుల కోసం ఉర్దూ స్టడీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ముస్లిం అభ్యర్థులు ఎక్కువగా ఉన్న హైదరాబాద్ పాత బస్తీలో స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేయాలని అక్బరుద్దీన్ ఒవైసీ కోరారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి చాలా కాలంగా దరఖాస్తులు క్లియర్ కాలేదు..ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు, సీఎం స్వయంగా బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలి. అలాగే దర్గాలలో నిర్వహణకు నిధులు కూడా ఇవ్వడం లేదు. షాదీ ఖానాలు అసంపూర్తిగా నిలిచిపోయిన చోట వాటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అక్బరుద్దీన్ ఒవైసీ కోరారు. రోడ్డు విస్తరణ పూర్తి చేసేందుకు ప్రభుత్వం 200 కోట్లు ఇవ్వాలని.. రోడ్డు విస్తరణ బాధితులకు పరిహారం వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాతబస్తీలో ఉస్మానియా ఆస్పత్రి గురించి పట్టించుకోవాలని.. శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలో మహేశ్వరం వద్ద ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అక్బరుద్దీన్ ఒవైసీ సూచించారు.

## బడ్జెట్ అంటే బ్రహ్మపదార్థం కాదు

(మొదటి పేజీ తరువాయి..) అవసరం లేదని కెసిఆర్ అన్నారు. బడ్జెట్ రెండు రకాలుగా ఉంటుంది. ఒక గవర్నమెంట్ బడ్జెట్ . ఒక ప్రైవేటు ఫ్యామిలీ బడ్జెట్ . ఈ రెండింటి మధ్య తేడా ఉంటుంది. ప్రైవేటు బడ్జెట్ వాళ్ల బ్యాంకు బ్యాలెన్స్, సంవత్సరం వచ్చే మొత్తం మీద కలిపి వచ్చే ఆదాయంపై ఆధారపడి ప్లానింగ్ ఉంటుంది. గర్నమెంట్ విషయంలో మొదటిసారి ప్లాన్ ప్రిపేర్ అవుతుంది. ఆ నిధుల కూర్పు జరుగుతుంది. ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఉండే వైటల్ పవర్ రెండే రెండు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ఎవరిపైనా పన్ను విధించొచ్చు. టాక్స్ ఎక్కువైందా ? తక్కువైందా ప్రజాకోర్టులో ప్రజలకు నచ్చపోతే తీర్పు చెబుతారు. ప్రజాస్వామ్యంలో ఉండే గొప్పదనమే అది. రాజ్యాంగం ప్రకారం.. కొన్ని పన్నులు రాష్ట్రాలు కొన్ని కేంద్రం వసూలు చేస్తాయి. కేంద్రం వసూలు చేసిన రాష్ట్రాల వాటా. ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ పోను పన్నేతర ఇంకో వెసులుబాటు మార్కెట్ బారోయింగ్. ఇవన్నీ కలిపి సమాహారం బడ్జెట్ అన్నారు. కఠోరమైన శ్రమశిక్షణను పాటిస్తున్నాం. అవినీతిని అణచివేశాం. గతంలో ఎన్నడూ లేనటువంటి పారదర్శకతను ప్రవేశపెట్టాం.

## ఉచితంగా సిమెంట్ బెంచీలు అందజేసిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు



**కరీంనగర్, మార్చి 15 (అక్షర వెలుగు):** నగరంలోని 47 వ డివిజన్ శాషా మహల్ ప్రాంతంలోని వృద్ధులు, పాదచారుల సౌలభ్యం కోసం ఉచితంగా సిమెంట్ బెంచీలు అందజేయాలని 47వ డివిజన్ కు చెందిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, గోపాలరావుపేట సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న వెంకట్ రామ్ రెడ్డి కి చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించిన ప్రసన్న రెడ్డి రెండు సిమెంట్ బెంచీలను డొనేట్ చేశారు. తమ విన్నపం పట్ల మానవతా హృదయంతో స్పందించిన సత్య ప్రసన్న రెడ్డి కి అబ్దుల్ రెహమాన్ తో పాటు 47వ డివిజన్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజ సేవ కార్యక్రమాలలో ముందుండి ప్రజలకు అండగా నిలవాలన్న వ్యక్తిత్వం కలిగిన ఇలాంటి నాయకులు సమాజానికి ఎంతో అవసరమని అబ్దుల్ రెహమాన్ అన్నారు.

## రంజాన్ మాసంకు ఏర్పాట్లు చేయాలని మేయర్ సునిల్ రావుకు వినతి పత్రం అందించిన ఎంఐఎం నేతలు



**కరీంనగర్, మార్చి 15 (అక్షర వెలుగు):** ఎప్రిల్ 3వ తేది నుండి రంజాన్ మాసం నెల ప్రారంభం కావడంతో నగరపాలక సంస్థ ద్వారా పండగ ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ యాదగిరి సునిల్ రావును ఎంఐఎం నేతలు కోరారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ చాంబర్ లో ఎంఐఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గులాం హామీద్ ఉస్సెన్ ఆద్వర్యంలో ఎంఐఎం కార్పోరేటర్లు మేయర్ సునిల్ రావు, కమీషనర్ సేవా ఇస్లావత్ ను కలిసారు. రంజాన్ పండగ ఏర్పాట్లును నగరపాలక సంస్థ ద్వారా ఘనంగా చేయాలని మేయర్ సునిల్ రావు, కమీషనర్ సేవా ఇస్లావత్ కు వినతి పత్రం అందించారు. నగరంలో ఉన్న ఈద్గ లాంటి ప్రార్థన స్థలాలను పరిశుభ్రం చేయించడంతో పాటు ఏమైనా రిపేరులు చేయించడం, పేయింటింగ్ వేయించడం, లైటింగ్ అరేంజ్ మెంట్, సౌండ్ సిస్టమ్, మంచి నీటి వసతి లాంటి సౌకర్యాలు కల్పించాలని మేయర్ సునిల్ రావును కోరారు. ఈ సంధర్బంగా మేయర్ సునిల్ రావు మాట్లాడుతూ... గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రంజాన్ మాసంకు ఏర్పాట్లు ఘనంగి చేస్తామని హామీ ఇచ్చారు. కావాల్సిన సదుపాలు, చదును కార్యక్రమాలకు నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీస్కుంటామని తెలిపారు. గత రెండు సంవత్సరాలు కోవిడ్ 19 కారణంగా రంజాన్ వేడుకలకు ఇబ్బందులు తలెత్తాయని ఈ సంవత్సరం రంజాన్ పండగను ఘనంగా జరుపుకునేలా చర్యలు తీస్కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గులాం హామీద్ హుస్సెన్, ఎంఐఎం కార్పోరేటర్లు గౌసియా బేగం అబ్బస్ సమీ, నుజహాత్ ఫర్వీన్ అలీ, అఖిల్ ఫిరోజ్, షరీఫొద్దిన్, షకీరా అంజూమ్ బర్కత్ అలీ, ఇఫ్రా తహరీన్ అథీనా, జహారా బాను మరియు ముస్లింపెద్దలు పాల్గొన్నారు.

## మంత్రి కేటిఆర్ పర్యటన ఏర్పాట్లను పూర్తి చేయాలి

మేయర్ సునిల్ రావు, కలెక్టర్ అర్,వి కర్ణన్



**కరీంనగర్, మార్చి 15 (అక్షర వెలుగు):** రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి 17 న నగర అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి కరీంనగర్ లో పర్యటన చేయనున్నారని మేయర్ సునిల్ రావు, కలెక్టర్ ఆర్.వి కర్ణన్ అన్నారు. మంత్రి పర్యటనకు సంబందించి ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో మంగళవారం రోజు మేయర్ సునిల్ రావు, కలెక్టర్ ఆర్.వి కర్ణన్, అదనపు కలెక్టర్ గరిమా అగర్వల్ మంత్రి కేటిఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. నగరంలోని మానేరు వంతెన పై వాటర్ పైలాన్ తో పాటు 24/7 వాటర్ సప్లై శిలాఫలకం, మానేరు రివర్ ఫ్రంట్ శిలాఫలకం పనులు మరియు రోడ్డు డివైడర్ పనులను పరిశీలించారు. అనంతరం ఉజ్వలా పార్కు సమీపంలో 5 కోట్ల రూ. నిధులతో నూతనంగా నిర్మాణం చేసిన బీసీ స్టడీ సర్కిల్ భవనం (వేనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య మరియు శిక్షణ కేంద్రం), మరో వైపు మార్కుఫేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన సభా వేదికను కూడ పరిశీలించి అధికారులను ఏర్పాట్ల పై ఆదేశించారు. ఈ సంధర్బంగా మేయర్ సునిల్ రావు, కలెక్టర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... మంత్రి కేటిఆర్ పర్యటనకు ఏర్పాట్లు అన్ని పకడ్బందీగా... సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఏలాంటి లోటుపాట్లు జరగకుండ అధికారులు ప్రత్యేక చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. అంతే కాకుండ నగరంలోని ప్రధాన రహాదారులు పరిశుభ్రంగా ఉంచాలని... మిడియంలో నాటిన హరితహారం మేక్కలు మరియు డివైడర్ల సుంధరీకరణ పనులు6 కూడ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ బోనాల శ్రీకాంత్, నగరపాలక సంస్థ కమిషనర్ సేవ ఇస్లావత్, డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్, నీటిపారుదల శాఖ ఎస్ ఈ శివ కుమార్, నగరపాలక సంస్థ ఈఈ కిష్టప్ప, డీఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం



**చందూరు, మార్చి 15(అక్షర వెలుగు):** చందూరు మండలం పుల్లెంల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఆరవ వార్డు లో ఐదు లక్షల సి సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన జెడ్ పి టి సి కర్నాటి వెంకటేశం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బిలి సంధ్యారాణి పంచాయితీ సెక్రెటరీ ప్రభు వర్ధన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ వార్డు సభ్యులు బొడ్డు శివ కృష్ణ ఇరిగి బుచ్చయ్య పాలకుర్తి దయానంద్ ఇరిగి యాదయ్య ము క మూల రాజు నీలకంఠం రాముడు పాకనాగరాజు గంట రాములు పోలే రవి పోలే నరేష్ వెంకటాచారి చెరుకు బిక్షం తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలి



**కరీంనగర్, మార్చి 15 (అక్షర వెలుగు):** కరీంనగర్ పట్టణ మరియు రురల్ మండలాలలో పని చేసిస్తున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా,డెస్క్ జర్నలిస్టులకు నివేశన స్థలాలు వెంటనే కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 17 సంవత్సరాలు గడుస్తున్న జర్నలిస్టులు ఇళ్ల స్థలాలకు నోచుకోలేదని ప్రభుత్వం ఇదిగో అదిగో అని కాలం గడుపుతూ వస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాల సాధనకోసం జర్నలిస్టులందరు కలిసి కట్టుగా పనిచేయాలని దానికి ఒక కార్యచరణ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తడూరు కరుణాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈద మదుకర్, బి విజయసింహారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎలగందుల రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు గజావాడ ఆంజనేయులు, వొద్దమల్ల విజయభాస్కర్, సంయుక్త కార్యదర్శులు ఎండి షుకూర్, సందీప్ కుమార్ జిల్లా కోశాధికారి టీ శరత్ రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ మహేంద్రాచారి ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు కే చంద్రశేఖర్ యూ రవీందర్, కోశాధికారి సతీష్ కుమార్,జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎమ్ శ్రీనివాస్, వీడియో జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డి సంపత్, ప్రేమ్ సాగర్, సీనియర్ జర్నలిస్టులు ఒంటెల కృష్ణ ,ఎవి రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

## కరకగూడెం మండలం మద్దల గూడెం పరిసర ప్రాంతంలో ట్రాలీ బోల్తా పడి ఇద్దరు మృతి

మరో 20 మందికి గాయాలు



**భద్రాద్రి కొత్తగూడెం, కరకగూడెం, మార్చి 15 (అక్షర వెలుగు):** భద్రాద్రికొత్తగూడెం కరకగూడెం మండలంలో మద్దెల గూడెం గ్రామం పరిసర ప్రాంతంలో ట్రాలీ బోల్తా పడి ఇద్దరూ మహిళలు మృతి. 20 మందికి గాయలు అయ్యాయి.. గుడికి వెళ్లి మొక్కు తీర్చుకొని తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం గుండాల మండలం దామెర తోగు గ్రామానికి చెందిన కల్తీ కృష్ణారావు మొక్కు తీర్చుకునేందుకు కుటుంబ సభ్యులు,బంధువుతో 5686. ట్రాలీ వాహనంలో ఆళ్లపల్లి మండలం లోని లొద్ది గూడెం గ్రామంలోని రెక్కల రామయ్య గుడికి సోమవారం బయలుదేరి మొక్కులు తీర్చుకొని కార్యక్రమం పూర్తి చేసుకొని రాత్రి సమయంలో తిరిగి వస్తుండగా కరకగూడెం మండలంలోని మద్దెల గూడెం గ్రామం రెండు పడకల ఇళ్ల సమీపంలోకి రాగానే వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టింది .దీంతో అందులో ప్రయాణిస్తున్న తాడ్వాయి మండలం వీరాపురం గ్రామానికి చెందిన స్వర్ణ (30) గుండాల మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సమ్మక్క (40 )అక్కడికక్కడే మృతి చెందగా అందులో ప్రయాణిస్తున్న 20 మంది కి గాయాలయ్యాయి. క్షతగాత్రులను నాలుగు 108 వాహనాల్లో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మూలమలుపు వద్ద వేగాన్ని అదుపు చేయలేకనే ఈ ప్రమాదం జరిగి నట్లు సమాచారం.

## సమాచార హక్కు చట్టం కోరిన వ్యక్తులకు సమాచారాన్ని నిర్దేశిత సమయంలో అందచేయాలి

కలెక్టర్ వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 15 (అక్షర వెలుగు):** సమాచార హక్కు చట్టం ద్వారా వ్యక్తులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత సమయంలోగా అందచేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో జిల్లా అధికారులు, సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సభ్యులతో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో సమాచారం అందించకపోవడం వల్ల ఆర్టీఐ కమిషనర్ వరకు వెళ్లాల్సి వస్తుందని, అంతవరకు రాకుండా ప్రతి రోజు వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి నిర్ణీత వ్యవధిలో సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను తప్పని సరిగా రిజిష్టరులో నమోదులు చేయాలని చెప్పారు. పోస్టల్ ఆర్డర్స్ను కార్యాలయపు బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని చెప్పారు. ఆర్టీఐ చట్టం ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తుకు సమాదానం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. ప్రతి కార్యాలయంలో తప్పని సరిగా రిజిష్టర్లు, అనాగర్లు నిర్వహణ జరగాలని చెప్పారు. సమాచార హక్కు చట్టం ద్వారా కార్యాలయాల్లో నిర్వహించాల్సిన ప్రొఫార్మాల గురించి అధికారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్దీ అశోకచక్రవర్తి, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాశ్, పౌర సరఫరాల శాఖ డియం ప్రసాద్, మిషన్ బగీరథ ఈ ఈ తిరుమలేష్, ఇరిగేషన్ ఈఈ రాం ప్రసాద్, ఆర్ఓ సులోచనారాణి, సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి సభ్యులు రఘుమాచారి, మహ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీసీ సంఘం నాయకుల ముందస్తు అరెస్ట్

ఆరేళ్ల గా పెండింగ్లో ఉన్న బీసీ కార్పొరేషన్ లోనులను వెంటనే విడుదల చేయాలి

తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సర్దార్ రాణాధీర్ సింగ్ రానా.



**కరీంనగర్, మార్చి 15 (అక్షర వెలుగు):** గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న బీసీ కార్పొరేషన్ లోను వెంటనే విడుదల చేయాలని కరీంనగర్ లో జాతీయ బిసి సంక్షేమ, యువజన సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి బయల్దేరిన నాయకులను అరెస్టు చేసిన కరీంనగర్ వన్టౌన్ పోలీసులు. అదుపు లోకి తీసుకున్న వారిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సర్దార్ రణధీర్ సింగ్ రానా మాట్లాడుతూ..గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న కార్పొరేషన్ లోను విడుదల చేయాలని.. బీసీ కార్పొరేషన్ కు బడ్జెట్ కేటాయించాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తమ బీసీ సంఘం నాయకులను అరెస్ట్ చేయడం సరైంది కాదని మండిపడ్డారు. తమకు రావాల్సిన నిధులను న్యాయంగా డిమాండ్ చేస్తే ప్రభుత్వం అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో బీసీల తరఫున ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆది మల్లేశం, కరీంనగర్ జిల్లా యువజన సంఘం కన్వీనర్ పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు బీసీ సంఘం నాయకులని కూడా అరెస్ట్ చేశారు

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**మందమర్రి, మార్చి 15 (అక్షర వెలుగు):** మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సారంగపల్లి, తుర్కపల్లి, దుబ్బపల్లి గ్రామాలలో ఎన్ఆర్ఈజిసి నిధుల ద్వారా 18లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులు మంగళ వారం ప్రారంభించడం జరిగింది. సిసి రోడ్డు పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మండల జడ్పిటిసి వేల్పుల రవి, మండల ఎంపిపి గుర్రం మంగ శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఫర్వీన్ సుల్తానా ఫిరోజ్ లు హాజరై,రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కృషితో మండలంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు నసిరొద్దిన్, గ్రామ ఉప సర్పంచ్ రమాదేవి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంజీవరావు, గ్రామ వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామ పెద్దలు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి మున్సిపాలిటీ ఎన్నికలు జరిగేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలి

అసెంబ్లీలో చెన్నూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్



**మందమర్రి, మార్చి 15 (అక్షర వెలుగు):** రాజ్యాంగంలో పొందుపరచిన 1/70చట్టం వల్ల చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రి మున్సిపాలిటీ తోపాటు రాష్ట్రంలోని మణుగూరు, పాల్వంచ, సారపాక, ఆసిఫాబాద్ మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగడం లేదని, ఎన్నికలు జరిగేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ మంగళవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1/70 చట్టం వల్ల ప్రజలకు ప్రజాప్రతినిధులు అందుబాటులో లేక, ప్రజాసమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ అభివృద్ధికి ఆటంకంగా మారిందన్నారు. స్థానికంగా ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటే పాలక పరమైన నిర్ణయాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా చర్యలు తీసుకోవచ్చునని తెలియజేశారు.1/70 చట్టం పై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు.1995సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిలీప్ సింగ్ భూరియా కమిటీ సూచించినట్లుగా 1996లో కేంద్రం మీసా చట్టం ద్వారా అర్బన్, పంచాయతీ లోకల్ బాడీలకు వెసులుబాటు కల్పించిన, రూరల్ లోకల్ బాడీలో అవలంభిస్తూ, అర్బన్ లోకల్ బాడిలో అమలుకు కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా సంబంధిత ప్రాంతాలకు సంబంధించిన ఎంపీలు పార్లమెంటు సమావేశాలు జరుగతున్న నేపథ్యంలో, దీనిపై పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేలా చూడలని ఎమ్మెల్యేలు ఎంపీలను కోరాలని తెలిపారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనను అంగీకరించడం లేదని, స్థానిక ప్రజా ప్రతినిధులు ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ సభ్యులు ఆంగీకరించేలా చొరవ చూపాలని సూచించారు.

## మంచిర్యాలలో నకిలీ ఉక్రెయిన్ డాక్టర్ కలకలం




**మంచిర్యాల, మార్చి 15 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నకిలీ ఉక్రెయిన్ డాక్టర్ ఉదాంతం కలకలం సృష్టించింది. ఉక్రెయిన్లో ఎండీ చేసిన వైద్యుడు ఇండియన్ కౌన్సిల్ అర్హత పరీక్ష రాయకుండానే కార్డియాలజిస్ట్గా కొనసాగు తున్నాడంటూ ఆరోపణలు రావడంతో మంచిర్యాల పట్టణంలోని శ్రీనిధి ఆసుపత్రిపై సంబంధిత అధికారులతో కలిసి, డిఎంహెచ్ఓ దాడులు జరిపారు. ఈ సందర్భంగా కార్డియాలజిస్ట్గా కొనసాగుతున్న డాక్టర్ కృష్ణమూర్తి తప్పుడు పత్రాలతో వైద్యం చేస్తున్నట్టుగా గుర్తించారు. ఎంబీబీఎస్కు సమానమైన విదేశీ ఎండీ సర్టిఫికేట్తో కార్డియాలజిస్ట్గా వైద్యం చేస్తూ, రోగుల జీవితాలతో చలాగాటం ఆడుతున్నాడని నిర్థారణ అయ్యిందని తెలిపారు. డాక్టర్ కృష్ణమూర్తి వ్యవహారంపై జిల్లా కలెక్టర్ భారతీ హొళికేరి కీ ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన కలెక్టర్ విచారణ చేసి, నివేదిక సమర్పంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తప్పుడు దృవపత్రాలతో వైద్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి కొమురం బాలు తెలియజేశారు.

## ఆర్కే న్యూటెక్ గనిలో ప్రమాదం

ఇరువురు కార్మికులకు గాయాలు



**మంచిర్యాల, మార్చి 15 (అక్షర వెలుగు):** సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గనిలో మంగళవారం ఉదయం షిఫ్ట్ లో ప్రమాదం చోటు చేసుకోగా, ప్రమాదంలో ఇరువురు గాయాల పాలు అయ్యారు. గని కార్మికు లు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గనిలో 1ఏ సీమ్ 13వ డీఫిల్లరింగ్ ప్యానల్ నందు కార్మికులు ఉదయం షిఫ్ట్ లో పనులు నిర్వహిస్తుండగా, సైడ్ ఫాల్ శబ్దాలు రావడంతో పని చేస్తున్న కార్మికులు భయంతో పరుగులు తీశారు. ప్రాణ భయంతో పరుగులు తీస్తున్న క్రమంలో ఎలక్ట్రిషన్ వి సురేష్ ఎస్డిఎల్ యంత్రాన్ని ఢీ కొట్టి కింద పడిపోగా, జనరల్ మజ్దూర్ సిహెచ్ శ్రీనివాస్ టబ్బులకు తాకి కింద పడి గాయాల పాలు అయ్యారు. గాయాల పాలైన ఇరువురు కార్మికులను యాజమాన్యం చికిత్స నిమిత్తం రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో గాయపడిన కార్మికులను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మందమర్రి అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి, పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యజమాన్యం రక్షణ మీద శ్రద్ధ చూపించాలని, ప్రమాదాలు జరుగుతున్నా సరైన చర్యలు తీసుకోకపోవడం మూలంగా గని ప్రమాదాలు చోటుచేసుకుంటాయని పేర్కొన్నారు. మార్చి 7న ఏఎల్పి ప్రమాదం జరిగి ఇద్దరు అధికారులు, ఒక ట్రైనీ కార్మికుడు చనిపోయిన సంగతి మారకముందే మరల ప్రమాదాలు చోటు చోటుచేసుకుంటున్నాయన్నారు. గాయపడిన కార్మికులను టీబీజీకేఎస్ కార్పొరేట్ చర్చల కమిటీ ప్రతినిధి ఏనుగు రవీందర్ రెడ్డి, గని ఫిట్ కార్యదర్శి జగన్ లు పరామర్శించి, మెరుగైన వైద్య సహాయం అందేలా చర్యలు చేపడతామని కార్మికులకు హామీ ఇచ్చారు.

## రెవిన్యూ క్యాంపు ఏర్పాటు చెయ్యాలని తాహాసిల్దార్ కి వినతి పత్రం




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 15 (అక్షర వెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని భూపాలపట్నం పంచాయతీలో నిరక్షరాస్యులైన పేద ప్రజలు ఉండడంతో భూమి పట్టాలు చేయించుకోలేక పోతున్నారని ప్రభుత్వం నుండి అందిస్తున్న ఏ ఒక్క పథకానికి అర్హులు కాలేక పోతున్నారని భూపాలపట్నం సర్పంచ్ కొర్సా కృష్ణంరాజు, ఉప సర్పంచ్ నిట్టా వెంకటేశ్వర్లు అన్నారు. భూపాలపట్నం గ్రామపంచాయతీలో అనేకమంది దళితులు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. అనంతరం రెవెన్యూ సమస్యలపై పినపాక తాహాసిల్దార్ విక్రమ్ కుమార్ ని కలిసి భూపాలపట్నం పంచాయతీలో రెవిన్యూ క్యాంప్ ను ఏర్పాటు చేయవలసిందిగా వినతి పత్రం అందజేశారు.

## వంట కార్మికులకు వేతనం పెంచటం హర్షనీయం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్




**ములుగు, మార్చి 15 (అక్షర వెలుగు):** రాష్ట్ర కేంద్రంలోని అసెంబ్లీ లో గౌరవ ముఖ్యమంత్రి గారు మధ్యాహ్న భోజన వంట కార్మికులకు గౌరవ వేతనం మూడు వేలకు పెంచుతున్నట్లు ప్రకటించడం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ ముఖ్యమంత్రి గారు మరొక సారి పెద్ద మనసు తో ఆలోచన చేసి కనీసం రోజుకు రూపాయలు 400 పడేటట్టుగా వేతనం పెంచితే కార్మికులకు న్యాయం జరుగుతుంది అని ఏఐటీయూసీ మరియు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంపాల రవీందర్ గారు ఒక ప్రకటనలో కోరుతూ అన్నారు మరొకసారి వంట కార్మికుల పై ఉదాసీన వైఖరితో మరికొంత పెంచాలని కోరుకుంటూ ఇది పెంచి నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం కార్మికుల పోరాటాలు ఎప్పుడు వృథా కావు ఇది కూడా పోరాట ఫలితమే అన్నారు.

అక్షర వెలుగు
తెలుగు దిన పత్రిక

# నిరుద్యోగ యువతి, యువకులకు ప్రభుత్వ స్టడీ సర్కిల్, ఉచిత రవాణా, భోజన సౌకర్యం కల్పించాలి



బీజేవైఎం అధ్యక్షుడు మర్రి సతీష్

**కరీంనగర్, మార్చి 15 (అక్షర వెలుగు):** ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే బిసి ఎస్టి,ఎస్సీ,ఈ బి సి వర్గాల నిరుపేద యువతీయువకుల కోసం జిల్లా కేంద్రంలో, అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రభుత్వ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఉచిత రవాణా ఉచితభోజన సదుపాయం కల్పించడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం జిల్లా శాఖ అధ్యక్షుడు మర్రి సతీష్ వన్ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మర్రి సతీష్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఎట్టకేలకు ఇన్నేళ్ళకు ఉద్యోగ ప్రకటన చేయడం శుభ పరిణామమే కానీ, ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహించి ఆదుకోవడానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే శిక్షణకు వచ్చే వారందరికీ ఉచిత రవాణా సౌకర్యం తో పాటు ఉచిత అల్పాహారం భోజన సౌకర్యం కల్పించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో పోటీకి సన్నద్ధమయ్యే బీసీ ,ఎస్సీ ,ఎస్టీ, ఈ బీసీ గా నిరుపేద యువతి , యువకులు లక్షలాది మంది ఉన్నారని, వీరంతా ప్రైవేట్ కోచింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకునే ఆర్థిక స్థితి వారందరికీ లేదన్నారు. జిల్లా కేంద్రంలో ఆయా నియోజకవర్గాలలో ప్రభుత్వం నైపుణ్య మైన సిబ్బందిని నియమించి ఉచిత స్టడీ శిక్షణ కేంద్రాలను , టి- సాట్ అందుబాటులోకి తెచ్చి, కోచింగ్ మెటీరియల్ కూడా ఉచితంగా అందించి నిరుద్యోగ యువతకు అందించి శిక్షణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ ,ఎస్టీ, ఈ బి సి నిరుపేద యువతీ యువకులపై రాష్ట్ర ప్రభుత్వానికి తగిన చిత్తశుద్ధి ఉంటే, వెంటనే ఉచిత స్టడీ సెంటర్లు, ఉచిత శిక్షణ మెటీరియల్, ఉచిత రవాణా, ఉచిత భోజన సదుపాయం కల్పించాలని బీజేవైఎం జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సంపత్ కుమార్ బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు గాయత్రి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేండ్ల ప్రవీణ్ రెడ్డి గారు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశిధర్ రెడ్డి గారు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఈసారి జశ్వంత్ శ్రీరాముల శ్రీకాంత్ గార్లు జిల్లా కార్యదర్శులు జూపల్లి ధీరజ్ అధికార ప్రతినిధులు శివ రమేష్ కార్యవర్గ సభ్యులు అజయ్ శివారెడ్డి జోన్ అధ్యక్షులు ఈసపల్లి మహేష్ మండల అధ్యక్షులు ప్రదీప్ మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## హిజాబ్‌పై కోర్టు ఆదేశం మత స్వేచ్ఛను రద్దు చేసింది: అసదుద్దీన్ ఒవైసీ

(మొదటి పేజీ తరువాయి..)

మరియు అల్లా ఆదేశాల మధ్య ఎంపిక చేసుకునేలా ఒత్తిడి తెచ్చిందని ఆయన అన్నారు. హైకోర్టు ఆదేశాలపై ఒవైసీ వరుస ట్వీట్లతో స్పందించారు. హిజాబ్ ధరించే మహిళలపై వేధింపులను చట్టబద్ధం చేయడానికి ఈ తీర్పు ఉపయోగించ బడదని అతను ఆశిస్తున్నాడు. బ్యాంకులు, ఆసుపత్రులు, ప్రజా రవాణా మొదలైన వాటిలో హిజాబ్ ధరించిన మహిళలకు ఇది జరగడం ప్రారంభించినప్పుడు ఎవరైనా ఆశించవచ్చు, చివరికి నిరాశ చెందవచ్చు, అతను చెప్పాడు. పిటిషనర్లు సుప్రీంకోర్టులో అప్పీలు చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ మరియు ఇతర మత సమూహాల సంస్థలు ఈ తీర్పుపై అప్పీల్ చేస్తాయని కూడా ఆయన ఆశిస్తున్నారురాజ్యాంగం యొక్క ఉపోద్ఘాతం ఒక వ్యక్తికి ఆలోచన, భావవ్యక్తీకరణ, విశ్వాసం మరియు ఆరాధన యొక్క స్వేచ్ఛను కలిగి ఉంటుందని చెబుతుంది. ఒక భక్తుడైన ముస్లింకి, హిజాబ్ కూడా ఒక ఆరాధనా చర్య," అని అతను వ్రాసాడు అవసరమైన మత పరమైన అభ్యాస పరీక్షను సమీక్షించాల్సిన సమయం ఇది. భక్తుడైన వ్యక్తికి, ప్రతిదీ అవసరం మరియు నాస్తికుడికి ఏమీ అవసరం లేదు. భక్తుడైన హిందూ బ్రాహ్మణునికి జానేయు తప్పనిసరి కానీ బ్రాహ్మణే తరులకు అది కాకపోవచ్చు. న్యాయమూర్తులు ఆవశ్యకతను నిర్ణయించ గలరనడం అసంబద్ధం," అని ఎంపీ అన్నారు. "యూనిఫాం ఏకరూపతను నిర్ధారిస్తుంది అనేది సాకుగా ఉంది. ఎలా? ధనిక/పేద కుటుంబానికి చెందిన వారెవరో పిల్లలకు తెలియదా? కులం పేర్లు నేపథ్యాన్ని సూచించలేదా?" అని అడిగాడు. "ఉపాధ్యాయులు వివక్ష చూపకుండా యూనిఫాం ఏం చేస్తుంది? ప్రపంచవ్యాప్తంగా, వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా పాఠశాల, పోలీసు ఆర్మీ యూనిఫామ్‌లలో సహేతుకమైన వసతి కల్పించడం అనుభవంలో ఉంది. హిజాబ్ మరియు సిక్కు తలపాగాలను అనుమతించడానికి ఐర్లాండ్ ప్రభుత్వం పోలీసు యూనిఫారానికి సంబంధించిన నిబంధనలను మార్చినప్పుడు, మోడీ ప్రభుత్వం దానిని స్వాగ తించిందని ఒవైసీ గుర్తుచేసుకున్నారు. "కాబట్టి స్వదేశంలో విదేశాలలో ద్వంద్వ ప్రమాణాలు ఎందుకు" అని ఆయన అడిగారు, హిజాబ్ మరియు యూనిఫాం రంగుల తలపాగాలు కావచ్చు ధరించడానికి అనుమతి. "వీటన్నింటి పర్యవసానం ఏమిటి? మొదట, ప్రభుత్వం లేని చోట సమస్యను సృష్టించింది. పిల్లలు హిజాబ్, బ్యాంగిల్స్ మొదలైనవి ధరించి పాఠశాలకు వెళ్తున్నారు. రెండవది, హింసను ప్రేరేపించడం మరియు కాషాయపు తలపాగాలతో ప్రతిఘటనలు జరిగాయి. కుంకుమపు తలపాగాలు "అత్యవసరం" కావా? లేదా హిజాబ్‌కి "ప్రతిస్పందన" మాత్రమేనా? మూడవది, ఆర్డర్ ప్రాథమిక హక్కులను సస్పెండ్ చేసింది. మీడియా, పోలీసులు అడ్మిన్ హిజాబ్ ధరించిన విద్యార్థులను ఉపాధ్యాయులను కూడా వేధించడం మేము చూశాము. పిల్లలు పరీక్షలు రాయకుండా నిషేధం కూడా విధించారు. ఇది పౌర హక్కులను ఉల్లంఘించడమే" అని ఎంపీ రాశారు.

## గడీల పాలనకు చరమ గీతం పాడుతాం

బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య



**కరీంనగర్, మార్చి 15 (అక్షర వెలుగు):**గడీల పాలన కు చరమగీతం పాడటమే బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యమని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య అన్నారు. జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ నిషాని రామచంద్రం ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన మాన్యవర్ కాన్షీరామ్ 88 వ జయంతి సభ కు ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యి కాన్షీరామ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు . అంతకు ముందు కార్యకర్తలు జిల్లా పార్టీ కార్యాలయం నుండి కరీంనగర్ పట్టణం లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ దేశం లో నూటికి 85% పేదలు అన్ని రంగాల్లో వెనకబడి ఉండడానికి గల కారణం మనకు రాజకీయ అధికారం లేకపోవడమే కారణం అని చెప్పి ప్రజలకు ఓటు విలువ చెప్పి వారిని రాజకీయ చైతన్యం చేసి బహుజనులకు రాజకీయ అధికారం సాధించిపెట్టారని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ లో దొరల పరిపాలన సాగుతోందని, తెలంగాణ ను అన్ని రంగాల్లో వెనక్కి నెట్టి 95% ప్రజలకు అన్యాయం చేస్తూ , ఉద్యమ కాలం లో నీళ్లు , నిధులు, నియామకాలు అని చెప్పి , అధికారం లోకి వచ్చాక గొర్రెలు, బర్రెలు, చేపలు అని మళ్లీ ప్రజలను కుల వృత్తుల వైపు నెట్టి రాజకీయ చైతన్యానికి దూరం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ లో బహుజన రాజ్య సాధనే లక్ష్యంగా డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ త్యాగం చేసి వచ్చారని ఆయన అన్నారు తెలంగాణ లో దొరల రాజ్యం ను కూల్చి , బహుజన రాజ్యం ను స్థాపించ్నపుడే మాన్యవర్ కాన్షీరామ్ నిజమైన నివాళులు అర్పించినవారమైతామని ఆయన అన్నారు . పార్టీ నిర్మాణాలే మన గెలుపు కు పునాది అని , మాతంగి అశోక్ అన్నారు. దేశం లో మతతత్వం పెరిగి పోతుందని , లౌకిక పార్టీ లు ఓట్లు చీల్చడం వలన వారు గెలుస్తున్నారని అన్నారు . ఈ సభ లో జిల్లా మహిళ కన్వీనర్లు జన్ను స్వరూప, ఆకెనపెల్లి శిరీష , జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజయ్య, ప్రధాన కార్యదర్శి నల్లాల రాజేందర్, కోశాధికారి ఉల్లెందుల మహేష్ , కార్యదర్శులు ఏనుగుల లింగయ్య, బోనగిరి ప్రభాకర్ , పల్లె ప్రశాంత్ గౌడ్ , శ్రీనివాస్ యాదవ్ మంద రవీందర్ , పాతర్ల రాజు మానకొండూర్ అసెంబ్లీ అధ్యక్షులు సంగుపట్ల మల్లేషం, చొప్పదండి అసెంబ్లీ అధ్యక్షులు మాంకాళి తిరుపతి హుజురాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు మారపెల్లి మొగిలయ్య , కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ టౌన్ అధ్యక్షులు గాలి అనీల్ కుమార్ , మహిళ కో కన్వీనర్ లు బామండ్ల ప్రమీళ, మీసాల సుజాత, నలువాల జమున , కరీంనగర్ అసెంబ్లీ అరుణ , జ్యోతి, మానకొండూర్ మహిళ కన్వీనర్ నిషాని సుమలత , లింగాల శారద, స్వప్న , అడ్వకేట్ అనూష అధిక సంఖ్య లో పాల్గొన్నారు

## ఆర్‌సిఓలతో 2వ రోజు ప్రత్యేక సమీక్షా సమావేశం

ఛైర్మన్ నారబోయిన స్వరూపరాణి రవి ఆధ్వర్యంలో నిర్వహణ



**నల్గొండ, మార్చి 15 ( అక్షర వెలుగు):** నల్గొండ జిల్లా పరిషత్ లో రెండవ రోజు సమీక్ష సమావేశం నిర్వహించారు అధికారులు నిబద్ధతతో పనిచేయాలని మంగళవారం జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం ఛైర్మన్ నారా బోయిన స్వరూపారాణి కమిటీ రివ్యూ లోభాగంగా మాట్లాడుతూ ప్రాథమికంగా బీసీ గురుకులలోని బ్యాక్లాగ్ సీట్ల అడ్మిషన్స్లో అవకతవకలు జరిగాయని, బీసీ గురుకులాల ప్రిన్సిపాల్స్ నేరుగా పై అధికారుల ఫోన్ కాల్స్ ద్వారా, ఎలాంటి పేపర్ ఆధారాలు లేకుండా అడ్మిషన్స్ ఇచ్చామని తెలియజేయడంతో, స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు, మండల ప్రజా ప్రతినిధులను కాదని ఎలా ఇస్తారని బీసీ గురుకులాల ఆర్ సీ వో షకీనా భాను పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాక్లాగ్ అడ్మిషన్ ఖాళీలలో పారదర్శకత లేదని, అందరూ ఆర్ సీఈవోల పై గౌరవ జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి నివేదిక సమర్పిస్తామని తెలియజేశారు. పేద విద్యార్థుల కోసం గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన గురుకుల పాఠశాలలో ఏ అధికారి అయినా అవకతవకలకు పాల్పడితే తప్పనిసరి బాధ్యులు అవుతారని హెచ్చరించారు. జిల్లలోని అందరూ గౌరవ జెడ్పీటీసీ సభ్యులు మరియు ఎంపీపీలు ఎప్పటికప్పుడు సంబంధిత మీ యొక్క మండలంలోని గురుకుల పాఠశాలను, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఎలాంటి పొరపాట్లు ఉన్న వెంటనే జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీకి లేఖ ద్వారా తెలియపర్చాలని కోరారు, ప్రతి నిరుపేద, అర్హులైన విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే మన లక్ష్యం అని తెలియజేసారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ సీఈవో కాంతమ్మ కమిటీ సభ్యులు జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ మోసిన్ అలి, సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం ప్రత్యేక ఆహ్వానితులు, గౌరవ సలహాదారు నారబోయిన రవి, నల్లగొండ జిల్లా హౌసింగ్ పి.డి. రాజ్ కుమార్, జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా నాయకుడు తాటి కృష్ణ



**ములుగు, మార్చి 15 (అక్షర వెలుగు):** తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామంలో యువ మోర్చా మండల అధ్యక్షులు జీడీ ప్రశాంత్ గారి పెద్దమ్మ జీడీ సమ్మక్క గారు పరమవదించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి గారు బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాడ్వాయి మండల ఇంచార్జి తాటి కృష్ణ గారు మరియు తాడ్వాయి మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి నరేష్ అల్లే జనార్దన్ జిల్లా అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవా రెడ్డి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ యాకుబ్ పాషా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంత రెడ్డి దళిత మైనార్టీ మోర్చాల జిల్లా ప్రధాన కార్యదర్శి లు గద్దల రఘు గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి దారవత్ దేవ్ సింగ్ మండల ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ సీనియర్ నాయకులు అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి పాయం నవీన్ తదితరులు పాల్గొన్నారు

## సందడి చేసిన హాస్యనటుడు బాబు మోహన్



**ములుగు, మార్చి 15 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట హాస్య నటుడు రాజకీయ నాయకుడు అయిన బాబు మోహన్ మంగళవారం మండలంలో సందడి చేశారు. మేడారం సమ్మక్క సారలమ్మ లను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఆయన మండల కేంద్రంలో టీ విరామం కోసం కారు దిగాడు. స్థానికులు వెంటనే బాబు మోహన్ ను గుర్తించి గుమి గుడారు. ఇంతలో స్థానిక సర్పంచ్ భర్త జోగ నాయక్ కూడా అక్కడికి రావడంతో చాలా మంది పోగయ్యారు. అందరితోనూ కులాసాగా మాట్లాడుతూ పరిచయాలు చేసుకొని సెల్ఫీలు దిగితూ హాస్య చలోక్తులు విసురుతూ కాసేపు గడిపారు. స్థానికులు స్థానిక సమస్యలను వివరించగా హైదరాబాద్ వస్తే తన వద్దకు రావాలని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం హైదరాబాద్ కార్లో వెళ్ళిపోయారు.

## మాకు దారి చూపండి తర్వాత పనులు చేపట్టండి: రజక సంఘం అధ్యక్షుడు ఎల్లయ్య



**ఇబ్రహీంపట్నం, మార్చి 15 (అక్షర వెలుగు):** ఎన్నో ఏళ్లుగా రజక సంఘం వాళ్లకు సంబంధించిన గ్రామకంఠం భూమి ఏదైతే ఉందో అది రజక సంఘం తరపున అప్పట్లో గ్రామపంచాయతీ తరపున ఈ సీ శేఖర్ గౌడ్ సర్పంచ్ గా ఉన్నప్పుడే గతంలో మాకు ఇచ్చారని నేడు ప్రభుత్వం మారిందని రజకులది కాదు అనడం తగదని గ్రామ పెద్దలు అన్నారు. ఈ సందర్భంగా సోమరాజు ఎల్లయ్య ,తండ్రి రాజయ్య మాట్లాడుతూ గతంలో ఏ విధంగా కాలువ ఉన్నదో ఆ విధంగానే చేయాలంటూ, మా తాతల తండ్రుల సమాధులు ఇక్కడే ఉన్నాయి మిగతా రజకుల సమాధులు అన్నీ ఇక్కడే ఉన్నాయి అంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ మా మా రజక సంఘం భూములను కోల్పోము అని రజక సంఘం ఆధ్వర్యం తరపున డిమాండ్ చేశారు. దోబీ ఘాట్ బోరు ఎలాగూ ఉన్నదో అలాగే ,పూర్వం లో ఎలాగ ఉన్నదో అలాగే చేపట్టాలని కోరారు. ఎట్టి పరిస్థితిలో మా జాగను (రజకుల )వదిలేది లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో పక్కనే ఉన్న భూమి వాస్తవ్యులు కోరే మల్లేష్ తండ్రి మల్లయ్య, సోమరాజు ఎల్లయ్య తండ్రి రాజయ్య, సోమరాజు రాజు, సోమరాజు వినయ్, రజక సంఘం తదితరులు పాల్గొన్నారు.

## చెత్త లోనే మునిగిపోయిన కొంగరకలాన్

పట్టించుకోని అధికారులు



**ఇబ్రహీంపట్నం, మార్చి 15 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్ లో కనిపించిన సంఘటన, స్వచ్ఛ భారత్ అనే కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, పురపాలక సంఘాలు స్వేచ్ఛ పదంలో నడవాలని ప్రభుత్వాలు చెప్తుంటే అధికారులు ఓవైపు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనీ కొంగరకలాన్ ప్రజలు వాపోతున్నారు. ఎన్నిసార్లు చెప్పినా కనీసం వార్డు లోకి ,చెత్త బండి వారు కూడా కొన్ని వార్డులలో కనీసం చెత్త బండ్లు కూడా రావడంలేదని మండిపడ్డారు. ఇకనైనా మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకుని సమస్య తీరే విధంగా చూడాలని కోరారు.

## పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు



**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, మార్చి 15 (అక్షర వెలుగు):** పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు మొదలైందని పలువురు మేధావులు ఆరోపిస్తున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపులో భాగంగా అన్ని నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట నెలకొల్పాలనే తపనతో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఏర్పర్చారని తెలుస్తోంది. అయితే ఈక్రమంలో పార్టీ సభ్యత్వం కోసం ఎవరైతే పని చేశారో. ఎవరైతే పని చేయరో వారిని పార్టీ నుంచి తొలగించాలని కొన్ని షరతులు ఉన్నాయా లేవా అనేది నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో పని చేసే విజయగాంధీ వర్సెస్ సంతోష్ కుమార్ మధ్య వర్గ పోరు జోరుగా నడుస్తోందని పలువురు అనకొస్తున్నారు. విజయగాంధీ ఒక వర్గం, సంతోష్ కుమార్ ఇంకో వర్గంతో పార్టీలో వర్గ పోరు లేవనెత్తి కాంగ్రెస్ పార్టీ పరువు తీస్తున్నారని పలువురు సీనియర్ నాయకులు అంటున్నారు. నిజానికి విజయగాంధీ వర్గం పార్టీ కోసం రెక్కలు ముక్కలు చేసుకొని పని చేస్తున్నారని సీనియర్ నాయకులు నియోజకవర్గ ప్రజలు వాపోతున్నారు. విజయగాంధీ వర్గం పార్టీ కోసం కష్టపడి పని చేస్తుంటే సంతోష్ కుమార్ వర్గం తట్టుకోలేక డీసీసీ అధ్యక్షుడుకి చెడుగా పుకార్లు పుట్టించి నియోజక వర్గ కో-కన్వీనర్ గురిజాల గోపిని, ఏ బ్లాక్ కో ఆర్డినేటర్ సయ్యద్ ఇక్బల్ హుస్సేన్ లను పదవుల నుంచి తొలగించారని పలువురు సీనియర్ నాయకులు, నియోజక వర్గ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.. సంతోష్ కుమార్ వర్గం దందాలు, పార్టీ పేరు చెప్పుకుని వసూళ్ళు చేస్తున్నారనే ఆరోపణలు జోరుగా నియోజకవర్గంలో జోరుగా వినిపిస్తున్నట్టు డీసీసీ అధ్యక్షుడిని నమ్మించి పార్టీ నుంచి తొలగించారని పలువురు సీనియర్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. సంతోష్ కుమార్ వర్గం ఏ ఒక్కనాడు పార్టీ జెండా పట్టి పార్టీ కోసం కష్టపడింది లేదని కొందరు వాపోతున్నారు. సంతోష్ కుమార్ కు డీసీసీ అధ్యక్షుడుకి మధ్య ఉన్న సంబంధం ఏంటనేది నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

## ఓసి 2 కార్మిక సమస్యలు పరిష్కారానికి కృషి

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ ఉపాధ్యక్షుడు వూకంటే ప్రభాకరరావు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 15 (అక్షర వెలుగు):** గుర్తింపు కార్మిక సంఘం విజ్ఞప్తి మేరకు నిర్వహిస్తున్న ఆపరేటర్ ప్రమోషన్ టెస్ట్ లలో కార్మికులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రకాశం ఖని 2 కార్మికులు ఏరియా టిబిజి కెయస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి ప్రభా కరరావు తెలిపారు. మంగళ వారం నాడు ఓసి 2 ను సందర్శించిన అయనకు కార్మికులు సమస్యలు తెలిపారు..క్యాంటీన్ నందు కోవిడ్ నేపద్యంలో భోజనాలు నిలిపివేశారని దానిని తిరిగి పున ప్రారంభించాలని తెలిపారు. ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్య సాధనలో ఎప్పటికప్పుడు రక్షణ చర్యలు చేపట్టి విధులు నిర్వహిస్తున్నప్పటికి మరింత రక్షణ పేరుతో సంబంధిత అధికారులు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. వీటితో పాటు మరి కొన్ని కార్మికుల సమస్యలు తెలుపగా అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ రవూఫ్, సిహెచ్ వెంకటేశ్వర రెడ్డి, అశోక్, చెరుకు వెంకటేశ్వర్లు, కాళ్ళ సత్యనారాయణ, కిషన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## మూతపడిన పైలాన్ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ఇబ్బందులు పడుతున్న రోగులు



**నాగార్జునసాగర్, మార్చి 15( అక్షర వెలుగు):** పైలన్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మూతపడడంతో స్థానిక రోగులు వృద్ధులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖకు కోట్ల రూపాయలు నిధులు ఇస్తున్నప్పటికీ సిబ్బంది కొరత అంటూ అధికారులు పైలాన్ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మూసేయడంతో ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అప్పటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ అతని సతీమణి పేరుతో వంద పడకల ఆస్పత్రిని నిర్మించారు. రోగులకు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పైలాన్ కాలనీలో కూడా ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఒక డాక్టర్ ఒక కాంపౌండర్, ఒక కెమిస్ట్రీ, ఇద్దరు నర్సులు, ఒక స్వీపర్ ఇక్కడ ఉండేవారు. దీంతో ఈ ప్రాంత ప్రజలకు ప్రాథమిక చికిత్స అవసరాలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి మందులను అందించేవారు. ఈ ప్రాంతంలోని మహిళలు వృద్ధులు పిల్లలు ఏ చిన్న సమస్య వచ్చినా ప్రవేటు ఆస్పత్రులకు వెళ్లి డబ్బు చెల్లించే పరిస్థితి లేని వారు ఈ ఆరోగ్య కేంద్రం నుండి వైద్య సేవలు పొందేవారు. గత కొంత కాలం నుండి డాక్టర్ లు లేకపోయినా అసిస్టెంట్ల ద్వారా రోగులకు సేవలు అందించేవారు. ఉన్నఫలంగా ఆరోగ్య కేంద్రాన్ని మూసివేయడంతో రోగులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఆరోగ్య ఉప కేంద్రం మూతపడడంతో ఆకతాయిలకు అడ్డాగా మారిందిఅని స్థానికులు విమర్శిస్తున్నారు. ఒక రోగి ఆటోలో హిల్ కాలనీ ఆస్పత్రికి కి వెళ్లి రావాలంటే సుమారు 30 రూపాయలు ఖర్చు వస్తుంది. దాంతో పేదవారు వెళ్లలేకపోతున్నారు. ఈ పరిస్థితులను అర్థం చేసుకొని అధికారులు స్పందించి పైలాన్ కాలనీ ఆరోగ్య కేంద్రాన్ని తెరిచి వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వ కమలా నెహ్రూ ఆస్పత్రి చీఫ్ సూపరిండెంట్ భాను ప్రసాద్ నాయక్ ను వివరణ కోరగా సిబ్బంది కొరతతో మూసి వేశామని త్వరలో తెరుస్తామని అన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి



**ములుగు, మార్చి 15 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల జెడ్పిటిసి తుమ్మల హరిబాబు అమ్మమ్మ గోవిందరావు పేట గ్రామ మొదటి సర్పంచ్ చెరుకూరి వెంకట రత్నం సతీమణి అన్నపూర్ణమ్మ 100 సం॥ మరణించడం జరిగింది మండల సూడి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు మండల టిఆర్ఎస్ పార్టీనాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి ఆమెకు నివాళులర్పించారు హరిబాబుని పరామర్శించారు ఈ కార్యక్రమం లో గ్రామ అధ్యక్షుడు అక్కిన పల్లి రమేష్ కోఆప్షన్ నెంబర్ బాబర్ గోవిందరావుపేట ఎంపిటీసీ వెలిశాల స్వరూప ఉప సర్పంచ్ అల్లంనేని హనుమంతరావు, వార్డ్ మెంబర్ అజ్మీర స్వరూప స్వప్న పి.ఎ.సి.ఎస్. డైరెక్టర్ మచినేని సాంబశివరావు మాజీ సర్పంచ్ దేవనాయక్ తలశిల వెంకన్న మండల ఉపాధ్యక్షుడు వర్ధం చందర్ రాజు సీనియర్ నాయకులు పెండం హేమాద్రి జెట్టి రాజు లకవత్ బత్తుల రాణి లకావత్ చందూలాల్ తాటికొండ శ్రీనివాస్ చనమల్ల ఐలయ్య రేగుల నాగరాజు విస్లావత్ వినోద్ అజ్మీరా సుమన్ బొల్లం శివ తదితరులు పాల్గొన్నారు

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

## ప్రజాస్వామ్యమంలో వారసత్వానికి చోటు లేదు

(మొదటి పేజీ తరువాయి..) ప్రజెంటేషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకంగా భాజపా ముందుకెళ్తున్న విధానాన్ని మోదీ ప్రశంసించారని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఉక్రెయిన్ నుంచి భారతీయులను తరలించే సమయంలో ఎలాంటి వివరాలు లేకుండా ప్రతిపక్షాలు రాజకీయం చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారన్నారు. భారతీయులకు పోలండ్ సహకరించిన విషయాన్ని కూడా ప్రస్తావించారన్నారు. కార్యక్రమంలో మంత్రులు అమిత్ షా,రాజ్‌నాథ్ సింగ్ తదితరులుకూడా పాల్గొన్నారు.

# మరో గొప్ప పుణ్యక్షేత్రానికి పునాది

- కరీంనగర్లో ఉత్తర తెలంగాణ దివ్యధామంగా టీటీడీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణం
- నగరం మధ్యలో పదెకరాలు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్
- స్థలం కోసం విశేష కృషి చేసిన మంత్రి గంగుల కమలాకర్
- వినోద్ కుమార్, దీవకొండ దామోదర్ రావు, గుండవరం వెంకట బాస్కర్రావుల కృషితో టీటీడీ ఆమోదం
- స్థల కేటాయింపు పత్రాన్ని కేసీఆర్ గారి చేతులమీదుగా అందుకున్న మంత్రి గంగుల, జీ.వి.బాస్కర్రావు
- ఏడాదిన్నరలోగా దేవదేవుని ఆశీస్సులు అందుకోనున్న భక్తులు
- సాకారానికి క్రుషి చేసిన టీటీడీకి, ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, మార్చి 15 (అక్షర వెలుగు):** కళియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవెంకటేశ్వరుడు కరీంనగర్ గడ్డకు తరలిరానున్నారు. నగరం నడిమధ్యలో టీటీడీ గుడి కోసం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పదెకరాల భూమిని కేటాయించారు. ఈ రోజు దానికి సంబందించిన అనుమతి పత్రాన్ని మంత్రి గంగుల కమలాకర్ తో పాటు టీటీడీ హైదరాబాద్ లోకల్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ జి.వి. బాస్కర్ రావులకు అసెంబ్లీలో అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ యాదాద్రిని అధ్భుతంగా తీర్చిదిద్దుతున్న గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, తిరుమల శ్రీవారి ఆలయ నిర్మాణానికి కరీంనగర్ పట్టణం మధ్యలో పదెకరాల్ని కేటాయించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భక్తులకు అత్యంత ప్రీతిపాత్రుడైన శ్రీనివాసుని గుడిని సీఎం కేసీఆర్ గారి సంకల్పంతో ఏడాదిన్నరలోనే భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. తిరుమలకు ఏమాత్రం తీసిపోకుండా యాదాద్రి వైభవం ప్రతిఫలించేలా అధ్భుతమైన వేంకటేశ్వర స్వామి గుడి నిర్మాణాన్ని చేపడతామన్నారు. ఆ శ్రీనివాసుని క్రుపతో ప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ వినోద్ కుమార్, నమస్తే తెలంగాణ సీఎండీ దీవకోండ దామెదర్ రావు, టీటీడీ తెలంగాణ లోకల్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గుండవరం వెంకట బాస్కర్ రావు గారి క్రుషితో మొన్నటి టీటీడీ బోర్డు సమావేశంలో కరీంనగర్ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి టీటీడీ బోర్డు ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి గారు, ఈవో జవహార్ రెడ్డి గారు మిగతా బోర్డు సభ్యుల ఆమోదం లభించిందన్నారు. ఇందుకు క్రుషిచేసిన వారికి, టీటీడీ పాలకమండలికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు మంత్రి. ఆలయాల పునరుద్దరణ, దూపదీప నైవేద్యాలు, నిత్య కైంకర్యాల నిర్వహణతో సీఎం కేసీఆర్ గారి సారథ్యంతో గుడులకు పూర్వవైభవం వస్తుందన్నారు. ధర్మాన్ని ప్రేమిస్తూ భక్తులకు విశేష రీతిలో సౌకర్యాలతో పాటు దేవదేవుని అనుగ్రహం లభించేలా ఆలయాల నిర్వహణ ప్రభుత్వం చేస్తుందన్నారు. సంవత్సరంన్నరలో పూర్తయ్యే కరీంనగర్ శ్రీనివాసుని ఆలయంతో ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని భక్తులకు ఆ భగవంతుడు మరింత చేరువవుతాడన్నారు మంత్రి గంగుల కమలాకర్. ఈ కార్యక్రమంలో మంత్రి గంగులతో పాటు టీటీడీ తెలంగాణ లోకల్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గుండవరం వెంకట బాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో చిట్ ఫండ్ మోసం వ్యాపారం, ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు అరెస్ట్

**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** చిట్ ఫండ్ వ్యాపారంలో డబ్బు వసూలు చేసి పలువురిని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్ డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ మంగళవారం అరెస్టు చేసింది.అరెస్టయిన వ్యక్తులు, తులసి దాస్ మరియు ఉప్పుగూడలోని శివసాయి నగర్ కాలనీకి చెందిన కార్తీక్ కుమార్ అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా ఓం గణేష్ ప్రైవేట్ చిట్‌ఫండ్ కంపెనీని అక్రమంగా నిర్వహిస్తూ ప్రతి నెలా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాడు."వారు ప్రజల నుండి సుమారు రూ. 4 కోట్లు వసూలు చేసి ఫిబ్రవరిలో పరారీ అయ్యారు" అని జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్) గజరావు భూపాల్ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.



# సాగునీటి ప్రాజెక్టులపై పక్కదారి పట్టించే యత్నాలు

**అవినీతి గురించి మాట్లాడకుండా అడ్డుకునే చర్యలు**
**అసెంబ్లీ ద్రవ్యవినిమయ బిల్లు చర్చలో భట్టి ఆవేదన**
**తెలంగాణ పథకాలు భేషుగ్గా ఉన్నాయన్న అక్బరుద్దీన్**



**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** సాగునీటి ప్రాజెక్టు అసలు లెక్కలు, అవినీతి గురించి మాట్లాడకుండా తెరాస మంత్రులు సభను పక్కదారి పట్టించారని సిఎల్‌పినేత భట్టి విక్రమార్క ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎన్ని టీఎంసీల నీళ్లు ఎత్తిపోశారు. దానికి ఎంత విద్యుత్ వినియోగించారు? ఆ విద్యుత్‌కు ఎంత ఖర్చయింది వంటి వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సభలో మంత్రులు, తెరాస నేతలు.. కాంగ్రెస్ పార్టీని కించపరచకుండా గౌరవంగా మాట్లాడాలని కోరారు. పదేపదే అవమానించడం వల్ల అధికారపార్టీ పరువే పోతుందని హితవు పలికారు. అలాగే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్రం వివక్ష చూపడం సరికాదని కాంగ్రెస్ ఎమ్మెల్యే భట్టి విక్రమార్క మండిపడ్డారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 171 కాలేజీలు మంజూరు చేస్తే తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వరు. ఒక్కో మెడికల్ కాలేజీకి రూ. 200 కోట్లు కేటాయించారు. ఒక వేళ మనకు ఒక కాలేజీని కేటాయించినా బాగుండేది కదా అన్నారు. నవోదయ విద్యాలయాల కేటాయింపుల్లోనూ కేంద్రం తెలంగాణ పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పిల్లలు ఏం చదువుకోవద్దా? అని నిలదీశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంపదలో వాటా రావాల్సిందేనని స్పష్టం చేశారు. ట్రిపుల్ ఐటీలు, ఐఐటీ, ఐఐఎంలు మనకు ఎందుకు ఇవ్వరు? ఎయిమ్స్కు నిధులు ఇవ్వరు. ఐటీఐఆర్‌ను ఇవ్వలేదు, నిమ్జ్ వంటి ప్రాజెక్టులకు నిధుల్లేవు. తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వకపోవడం దారుణం. ఈ దేశంలో సృష్టించబడుతున్న సంపద తెలంగాణ రాష్ట్రానికి కూడా రావాల్సిందే. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయడం కేంద్రానికి తగదన్నారు. పాతబస్తీలో స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. సభ సజావుగా నడిపిన స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డికి ఓవైసీ అభినందనలు తెలిపారు.

# హైకోర్టు తీర్పును స్వాగతించిన సిఎం బొమ్మై

**హైకోర్టు తీర్పును అందరూ పాటించాల్సిదే అని వ్యాఖ్య**



**బెంగుళూరు, మార్చి 15 (అక్షర వెలుగు):** విద్యా సంస్థల తరగతి గదుల్లో విద్యార్థినులు హిజాబ్ ధరించరాదని కర్ణాటక ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు సమర్థించడాన్ని ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయ్ స్వాగతించారు. బాలల ప్రయోజనాల కోసం హైకోర్టు తీర్పును అందరూ పాటించాలని పిలుపునిచ్చారు. ఇది బాలల విద్యకు, భవిష్యత్తుకు సంబంధించిన విషయమని చెప్పారు. కర్ణాటకలోని ఉడిపిలో ఉన్న ఓ ప్రభుత్వ ప్రీ-యూనివర్సిటీ కళాశాలలో విద్యార్థినులు హిజాబ్ ధరించే హక్కుపై పోరాటం ప్రారంభించారు. తరగతి గదుల్లోకి హిజాబ్ ధరించి, ప్రవేశించడాన్ని యాజమాన్యం అడ్డుకుంటున్నట్లు ఆరోపించారు. అనంతరం కొందరు కాషాయ కండువాలు ధరించడం ప్రారంభించారు. దీంతో యూనిఫాంను నిర్దేశించిన విద్యా సంస్థల్లోని తరగతి గదుల్లోకి మతపరమైన వస్త్రాలను ధరించి, వెళ్ళకూడదని ఫిబ్రవరి 5న కర్ణాటక ప్రభుత్వం ఆదేశించింది. దీనిపై కొందరు విద్యార్థినులు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. రాజ్యాంగం ప్రకారం తమ ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని, హిజాబ్ ధరించడం ఇస్లాం ప్రకారం చాలా అవసరమని వాదించారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ, మతపరమైన వస్త్రాలను ధరించడంపై తాత్కాలిక నిషేధం విధించింది. పిటిషన్లపై దాదాపు 11 రోజులపాటు విచారణ జరిపింది. ఫిబ్రవరి 25న తీర్పును రిజర్వు చేసింది. మంగళవారం తీర్పు చెప్తూ, హిజాబ్ ఇస్లాం మతాచారాల్లో భాగం కాదని తెలిపింది. కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రితు రాజ్ అవస్థి నేతృత్వంలోని సంపూర్ణ ధర్మాసనం తీర్పు చెప్తూ, ముస్లిం మహిళలు హిజాబ్‌ను ధరించడం ఇస్లామిక్ విశ్వాసంలో ముఖ్యమైన మతాచారం కాదని తెలిపింది. స్కూల్ యూనిఫాంను నిర్ణయించడం సరైనదేనని, దీనికి రాజ్యాంగం కూడా అనుమతి ఇస్తోందని తెలిపింది. దీనిపై విద్యార్థినీ, విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేయకూడదని స్పష్టం చేసింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ కృష్ణ ఎస్ దీక్షిత్, జస్టిస్ జేఎం ఖాజీ ఉన్నారు. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయ్ మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ, ఈ తీర్పును అందరూ పాటించాలని కోరారు. ఇది విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్తుకు, విద్యకు సంబంధించిన అంశమని చెప్పారు. తరగతులకు, పరీక్షలకు ఎవరూ గైర్హాజరు కావొద్దని కోరారు. ప్రజలంతా శాంతియుతంగా వ్యవహరించాలని కోరారు. మత పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రశాంతంగా ఉండాలని పిలుపునిచ్చారు.



# దేశంలో ఫెడరలిజం ప్రమాదంలో పడింది

**యూపిఎపై నిందలు మోపి అధికారంలోకి వచ్చారు**
**యూపిఎ నాటి ఆర్థికాభివృద్దికన్నా దిగజారింది**
**కరోనాతో వచ్చిన ఆర్థిక దివాళా కానేకాదు**
**డబుల్ ఇంజన్ ప్రభుత్వం పేరుతో మోసం**
**తెలంగాణ కన్నా అధ్వాన్నంగా యూపి పురోగతి**
**హిజాబు లాంటి వివాదాలతో పెట్టుబడులు వస్తాయా**
**మత చిచ్చులపై యువత అపక్రమత్తం కావాలి**
**అసెంబ్లీ వేదికగా కేంద్రం తీరును తూర్పారా పట్టిన కెసిఆర్**



**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** యూపీఏ మీద నిందలు మోపి బీజేపీ ప్రభుత్వంలోకి వచ్చిందని, బిజెపి తీరుతో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని సిఎం కెసిఆర్ అసెంబ్లీ వేదికగా మారోమారు ధ్వజమెత్తారు. తెలంగాణతో పోలిస్తే దేశ జిడిపి రేటు అతి తక్కువగా ఉందన్నారు. కరోనా వల్ల వచ్చిన ప్రమాదం కాదన్నారు. బీజేపీని నమ్మి ఓటేసినందుకు ప్రజల పరిస్థితి అన్న వస్త్రానికి పోతే.. ఉన్న వస్త్రం పోయినట్లుగా మారింది. దేశ ఆర్థిక పరిస్థితి పడిపోవడానికి కరోనా కారణం కాదు. ఎప్పటినుంచో దేశ ఆర్థిక పరిస్థితి పడిపోయిందన్నారు. ఇకపోతే డబుల్ ఇంజిన్ అంటూ ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపైనా కెసిఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్‌గా ఉన్న యూపిలో అభివృద్ధి తెలంగాణ కన్నా తక్కువగా ఉందన్నారు. కేంద్రంలో,రాష్ట్రంలో ఒకే ప్రబుత్వం ఉండాలన్న విధానంతో లాభం జరిగిందా నష్టం జరిగిందా అన్నది గమనించాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమంటూ కేంద్రం అధికారంలో ఉన్న బీజేపీ తరచూ చెబుతున్నమాట.. తెలంగాణలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతోందని వ్యాఖ్యానిస్తున్నారు.. అయితే, వారికి కౌంటర్ ఇచ్చారు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు.. అసెంబ్లీలో వివిధ అంశాలపై మాట్లాడిన ఆయన.. డబుల్ ఇంజన్ సర్కార్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు.డబుల్ ఇంజన్ కాదు.. అది ట్రబుల్ ఇంజన్ అంటూ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా పలు గణాంకాలను అసెంబ్లీలో ప్రస్తావించారు. ఉత్తరప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ ప్రభుత్వ పాలనలో ఆర్థిక వృద్ధి దేశంలో చివరి స్థానంలో ఉందని గుర్తుచేసిన ఆయన.. సింగల్ ఇంజన్ ప్రభుత్వం ఉన్న తెలంగాణ మొదటి వరుసలో ఉందని పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ స్టాటజీ తెలంగాణలో పనిచేయవని అసెంబ్లీ వేదిగా స్పష్టం చేశారు.హైదరాబాద్ ఐటీ ఎగుమతుల విలువ ఏడాదికి దాదాపు లక్షన్నర కోట్లు ఉంటే.. బెంగళూరు ఐటీ ఎగుమతుల విలువ ఏడాదికి రూ. 3 లక్షల కోట్లు. ఎవరు ఏ బట్టలు వేసుకుంటే ప్రభుత్వానికి ఏం సంబంధం అని హాజాబును దృష్టిలో పెట్టుకుని వ్యాఖ్యానించారు. మత కలహాలు పెట్టి హిజాబ్ పంచాయితీ పెట్టారు. ఇలాంటి ఆలోచనలు చేస్తే దేశం ఏమవుతుందన్నారు. హిజాబ్ లాంటి ఇష్యూలు ఉంటే దేశానికి పారిశ్రామికవేత్తలు వస్తారా అన్నారు. ఇలాంటి వివాదాలు దేశ యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయి. కేంద్ర తీరును అన్ని రాష్ట్రాలు వ్యతిరేకించాలి. కొందరు దేశంలో విషబీజాలు నాటుతున్నారు. మతచిచ్చు పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. దేశంలో ఫెడరలిజం ప్రమాదంలో ఉందన్నారు. అధికార ప్రతిపక్షం అనే భేదాభిప్రాయాలు లేకుండా ఫెడరల్ స్ఫూర్తి పై చర్చ చేయాల న్నారు. ఆల్ ఇండియా సర్వీస్ అధికారుల విషయంలో కేంద్రం రాష్ట్రాల హక్కులు కాల రాస్తుందన్నారు. వాళ్ళను కూడా చెప్పు చేతుల్లో పెట్టుకోవాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. ఓట్లు..సీట్లు లెక్క పెట్టుకోవడమే రాజకీయం కాదని, ప్రేమ పూర్వక దేశంలో విషబీజాలు నాటుతున్నారని ఆయన విమర్శలు గుప్పించారు. బెంగుళూరు సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ ఐటీ లో రెండో ప్లేస్ లో ఉన్నాం, ఫార్మాకి ఫేమస్ హైదరాబాద్ అని ఆయన వ్యాఖ్యానించారు. మత కలహాలు పెట్టి హిజాబ్ పంచాయతీ పెట్టారని, ఆహార అలవాట్ల మీద పంచాయతీ, ప్రభుత్వంకి వీటి మీద సంబంధం ఏంటని ఆయన ప్రశ్నించారు. సంకుచిత ఆలోచన చేస్తే దేశం ఏమవుతుందని, ఉన్మాద చర్య ఇది అంటూ ఆయన ధ్వజమెత్తారు. అనేక వ్యయ ప్రయాసాల మీద నిలబడ్డా దేశం ఏం అవుతుందని, యూపీఏ మీద రకరకాల నిందలు మోపి ఇప్పుడున్న ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందన్నారు. రాష్ట్రాల ఉనికి లేకుండా చేస్తాం, రాష్ట్రాలను అణిచేస్తాం అనే దుర్మార్గ వైఖరితో కేంద్రం ఉంది. కేంద్రం పనితీరు మనకన్నా దారుణంగా ఉంది. ప్రస్తుతం భారతదేశం అలప్పు 152 లక్షల కోట్లు. కేంద్ర ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోంది. దేశంలో ఫెడరలిజం ఇప్పుడు ప్రమాదంలో ఉంది. ఐఎస్ఎస్‌ల విషయంలోనూ కేంద్రం కొత్త అధికారాల కోసం ప్రయత్నిస్తోంది. ఇది చాలా దుర్మార్గమైన చర్య అని చెప్పారు. 25 వేల మంది విద్యార్థులు ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయారు. ఎంబీబీఎస్ చదవుకోడానికి అక్కడికి వెళ్లారు. ఉక్రెయిన్‌లో ఎంబీబీఎస్ ఖర్చు తక్కువ అని విద్యార్థులు చెబుతున్నారు. ఉక్రెయిన్ నుంచి వచ్చిన విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకుండా ప్రభుత్వం చదివిస్తుందని సీఎం కేసీఆర్ తెలిపారు. భట్టివిక్రమార్క మావూరు మనబడి విషయంలో ప్రశంసించారని, ఆయన అనేక విషయాలు మాట్లాడారని, అయితే కేంద్రంచేస్తున్న దుర్మార్గాలను మాపై మోపరాదన్నారు. ఇవన్నీ పార్లమెంటులో చర్చించాల్సిన అంశాలన్నారు. భట్టికి ప్రమోషన్ ఇచ్చిమనమంతా ఆయనను పార్లమెంట్‌కు పంపుదామన్నారు. దీంతో సభలో నవ్వులు విరిసాయి. మన వద్ద ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతూనే కాపాడుతున్నామన్నారు. ఆర్టీసీ, సింగరేణి సంస్థలను మన పరిధిలో ఉన్న మేరకు కాపాడుకుంటూ వస్తున్నాం. హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ పబ్లిష్ బై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం.. డజన్ల కొద్ది విషయాల్లో తెలంగాణ రాష్ట్రం కొత్త రాష్ట్రమైనప్పటికీ అద్భుతమైన విజయాలు సాధిస్తుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెబుతుంది. అన్నింటిపై ఆర్థికమంత్రి సవివరంగా వివరించారు.

# సెర్ఫ్ ఉద్యోగులకు కెసిఆర్ హామీ

**వారిని తిరిగి విధుల్లోకి తీసుకోనున్నట్లు ప్రకటన**

**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** రాష్ట్రంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, సెర్ప్, మెప్మా ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభవార్త చెప్పారు. సెర్ప్‌లో 4,500 మంది పని చేస్తున్నారు. సెర్ప్ సొసైటీ.. ప్రభుత్వ ఉద్యోగులు కాదు. అయినప్పటికీ మహిళా సంఘాలను చైతన్యం చేసేందుకు, ఆర్గనైజింగ్ కెపాసిటీ పెంచేందుకు విశేష కృషి చేస్తున్నారు. మంచి ఫలితాలు వస్తున్నాయి. సర్ఫ్ ఉద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తాం. ఫీల్డ్ అసిస్టెంట్స్ అని చెప్పి ఉపాధిహామీలో పని చేస్తారు. వారు ప్రభుత్వ ఉద్యోగులు కాదు. ఓ భ్రమలో సమ్మెకు వెళ్లారు. సమ్మె వద్దని పంచాయతీరాజ్ శాఖ మంత్రి, సంబంధిత శాఖ అధికారులు చెప్పినా వినకుండా వెళ్లారు. ఇప్పుడు తప్పయిందని అక్కడికి ఇక్కడి తిరుగుతున్నరు. వాళ్లపై మాకేం కోపం లేదు. ఆ అవసరం లేదు. వారికి పెద్దన్నలా హెచ్చరిస్తున్నా.. ఇకపై పొరపాట్లు పునరావృతం చేయొద్దు. మానవతా దృక్పథంతో తీసుకుంటాం. మళ్లీ ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకుంటాం. వాళ్లు పొరపాటు చేశారు.. పెద్ద మనసుతో వాళ్లను క్షమించాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారు. ఇకపై మళ్లీ ఆ తప్పుమని చేయమని చెప్పారు. అందరి మాటనే నా మాట.. వారందరిని విధుల్లోకి తిరిగి తీసుకుంటాం' అని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఆ తర్వాత మెప్మా ఉద్యోగులకు సైతం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తామని అన్నారు. వాళ్లను సైతం పరిగణలోకి తీసుకుంటామన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల మంత్రులు ఆర్థిక మంత్రితో కలిసి లెక్కలు తేల్చి, అందరికీ న్యాయం చేస్తాం' అన్నారు.

# దళితబంధుతో 40వేల కుటుంబాలకు లబ్ది: కెసిఆర్

**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** మార్చి 31 నాటికి 40 వేల కుటుంబాలకు దళిలబంధు అందిస్తామని సీఎం కేసీఆర్ తెలిపారు. ఇప్పటినుంచి సంవత్సరానికి రెండు లక్షల కుటుంబాలకు దళితబంధు ఇవ్వబోతున్నట్లు కేసీఆర్ అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. దళితులను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. బ్యాంకు నుంచి నేరుగా లబ్దిదారుని ఖాతాలోకి డబ్బులు జమ అవుతాయని ఆయన అన్నారు. ఎమ్మెల్యేలు వారివారి నియోజకవర్గాల్లో ఈ పథకం విజయవంత మయ్యేలా చూడాలని కోరారు. దళితులందరికోసం 'దళిత రక్షణ నిధి' పేరుతో 4 వేల కోట్లు కేటాయించామన్నారు. దీంతో భవిష్యత్‌లో వారి సమస్యలను తీర్చే ఏర్పాట్లు చేస్తామన్నారు.

# ఉక్రెయిన్ వైద్య విద్యార్థులకు శుభవార్త

**వారి చదువులు పూర్తయ్యేలా ఇక్కడే ఆదరిస్తాం ● అసెంబ్లీ వేదికగా సిఎం కెసిఆర్ ప్రకటన**

**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** ఉక్రెయిన్-రష్యా యుద్ధం నేపథ్యంలో.. ఉక్రెయిన్‌లో మెడిసిన్ చేసేందుకు వెళ్లిన విద్యార్థులు అంతా తిరిగి సొంత ప్రాంతాలకు చేరుకున్నారు.. యుద్ధం ప్రారంభానికి ముందే వచ్చినవారు ఈజీగా గమ్యం చేసిరినా.. యుద్ధం ప్రారంభం అయ్యేవరకు అక్కడే ఉన్న విద్యార్థులు మాత్రం కన్న భూమిని చేరడానికి చాలా కష్టాలు పడాల్సి వచ్చింది.. అయితే, మెడిసిన్ చేసేందుకు వెళ్లి.. యుద్ధంతో మధ్యలోనే రిటర్న్ రావాల్సిన వచ్చిన విద్యార్థులు.. మాకో మార్గం చూపండి అంటూ కేంద్రాన్ని వేడుకుంటారు.. అంతేకాదు.. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు.. అయితే, ఉక్రెయిన్ రిటర్న్ విద్యార్థులపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రాంతం నుంచి ఉక్రెయిన్‌కు 700 మందికి పైగా విద్యార్థులు వెళ్లారని.. అందరూ డాక్టర్లు అవ్వాలనే ఉద్దేశంతోనే ఆ దేశానికి వెళ్లారని.. ఇక్కడ వసతి లేదు కాబట్టి ఆ దేశం పోయారని గుర్తుచేశారు.. ఇక, కింద మీద పడి టికెట్లు మనమే పెట్టి పిల్లల్ని ఇంటికి చేర్చామన్న కేసీఆర్.. మా పిల్లల చదువులకు ఎంత ఖర్చు అయినా తెలంగాణ ప్రభుత్వం భరిస్తుందని స్పష్టం చేశారు.. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తున్నామని అసెంబ్లీ వేదికగా వెల్లడించిన కేసీఆర్.. ఉక్రెయిన్‌లో మెడిసిన్ చదువుతున్న వారి ఖర్చు భరించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. చదువు పూర్తి అయ్యేందుకు వారికి సహకరిస్తామని తెలిపారు ముఖ్యమంత్రి కేసీఆర్.

# జివో 111 అర్ధరహితం..ఎత్తేస్తాం

**అసెంబ్లీలో ప్రకటించిన సిఎం కెసిఆర్**

**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వెలుగు):** జంటనగరాల తాగునీటి కోసం తీసుకొచ్చిన 111 జీవోపై కేసీఆర్ అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. 111 జీవో అర్ధ రహితం.. ఈ జీవోను ఎత్తేస్తామని పేర్కొన్నారు. 'హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రజల తాగునీటి సమస్య తీర్చడం కోసం ఈ జీవో విడుదల చేశారు. ఈ జీవో కింద లక్షా 32 వేల 600 ఎకరాల స్థలముంది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లేక్‌లు కలుషితం కాకుండా అప్పట్లో ఈ జీవో పెట్టారు. ఇప్పుడు అసలు ఆ నీళ్లే వాడటం లేదు. మరో 100 సంవత్సరాల వరకు హైదరాబాద్‌కు తాగునీటి సమస్య రాదు. ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు కోసం ఎదురుచూస్తున్నాం. ఆ రిపోర్టు రాగానే గ్రీన్ జోన్, మాస్టర్ ప్లాన్ అమలు చేస్తూ 111 జీవోను ఎత్తివేస్తాం' అని సీఎం తెలిపారు. ఎమ్మెల్యే అడిగినప్రశ్నపై సిఎం కెసిఆర్ ఈ సమాధానం ఇచ్చారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com